# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 214 సోమవారం 13- 04 - 2026 పేజిలు : 4 వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



**రిపోర్టర్లు కావలెను**

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్టంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



**ముఖ్య ప్రకటనలు**

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.

ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349


## ఆశా భోంస్లే మృతిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ నివాళి



**అమరావతి, ఏప్రిల్ 12 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రసిద్ధ గాయని ఆశా భోంస్లే (92) తుది శ్వాస విడిచారు. నిన్న (శనివారం) సాయంత్రం ఆమె అస్వస్థతకు లోనయ్యారు. ఛాతిలో ఇన్ఫెక్షన్ సోకడంతో ఆమెను ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆస్పత్రిలో చేర్పించగా ఈరోజు (ఆదివారం) తుదిశ్వాస విడిచారు. ఆమె మృతిపై ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ నివాళులు అర్పించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సినిమా రంగానికి ఆశా భోంస్లే చేసిన సేవలను కొనియాడారు. ఆశాభోంస్లే బహుముఖ ప్రజ్ఞాశాలి: సీఎం చంద్రబాబు ప్రముఖ గాయని ఆశాభోంస్లే మరణవార్త విని తీవ్రంగా విచారించానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఒక దిగ్గజ, బహుముఖ ప్రజ్ఞాశాలిగా, భారతీయ గాయనిగా ఆమె పేరు సంపాదించారని కొనియాడారు. సంగీత పరిశ్రమకు ఆమె చేసిన అసాధారణమైన సేవలు ఏడు దశాబ్దాలకు పైగా విస్తరించి ఉన్నాయని తెలిపారు. ఆమె పాడిన పాటలు తరతరాలను సుసంపన్నం చేశాయని అన్నారు. పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత అయిన ఆమె వారసత్వం భారతదేశ సంగీత వారసత్వంలో ఒక అంతర్భాగంగా నిలిచి, యుగయుగాల పాటు ప్రతిధ్వనిస్తూనే ఉంటుందని చెప్పుకొచ్చారు. ఆమె కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులకు సీఎం చంద్రబాబు సంతాపం తెలిపారు.

ఆశా భోంస్లే యువతను ఉర్రూతలూగించారు: పవన్ కల్యాణ్

2 లో






- విచ్చలవిడిగా మద్యం బెల్ట్ షాపులు
- పల్లెలను కిక్కెక్కిస్తున్న మినీ వైన్స్
- రాజకీయ అండతో రెచ్చిపోతున్న మద్యం మాఫియా..!?
- కళ్లకు గంతలు కట్టుకున్న ఎక్సైజ్ నిఘా


**క్రైం కౌంటర్, ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో :** ఉమ్మడి గుంటూరు జిల్లాల్లోని వందల గ్రామాల్లో మద్యం ఏరులై పారుతోంది.. అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ దందా జోరు రోజూ రోజుకు పెరుగుతున్నది.. ప్రతీ గ్రామానికో మెడికల్ షాప్ ఉంటుందో ఉండదో కానీ, వీధికొక బెల్ట్ షాప్ ఉంటుందంటే అతిశయోక్తి కాదంటున్నారు.. దీంతో మందు బాబుల జేబులకు చిల్లులు పడుతున్నాయి.. కొన్ని గ్రామాలు, తండాల్లో జోరుగా గుడుంబా అమ్మకాలు సాగుతున్నాయని క్రైం కౌంటర్ పత్రిక దృష్టికి వచ్చింది. వేసవి కాలం కావడంతో పట్టణ శివారు గ్రామాల్లో ఇప్పటికే గుడుంబా, బెల్లం దంపులు పెద్దఎత్తున దిగాయనే ఆరోపణలున్నాయి. ఎప్పుడో ఎలక్షన్లప్పుడో, కొన్ని సందర్భాల్లో నామమాత్రంగా చర్యలు తీసుకుంటున్న పోలీస్, ఎక్సైజ్ శాఖలు తర్వాత వారికి సహకరించినంత పని చేస్తున్నారనే విమర్శలు మెండుగా ఉన్నాయి..

**యథేచ్ఛగా బెల్టు దందా..**

పల్నాడు, గుంటూరు జిల్లాల్లో బెల్టు దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. లైసెన్సు పొందిన మద్యం దుకాణాల నుంచి నిత్యం గ్రామాలకు మద్యం సరఫరా అవుతున్నా, సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రైవేట్ వైన్స్ ఆదాయం పెంచుకోవాలనే ఉద్దేశంతో గ్రామాల్లో బెల్టు షాపులు విచ్చలవిడిగా పెరిగిపోయి, మద్యం అమ్మకాలు నిరాటంకంగా సాగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.

**బార్‌లను తలపిస్తున్న బెల్టు షాపులు..**

ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైన్ షాపుల యజమానులు ఇచ్చిన ధైర్యంతో, గ్రామాల్లోని బెల్టు షాపులు "ఆరు క్వార్టర్లు, మూడు బీర్లు" అన్న చందంగా విచ్చలవిడిగా బార్‌లను తలపించేలా నడుస్తున్నాయని ప్రజలు మండిపడుతున్నారు. ఉదయం లేదు.. రాత్రి లేదు.. ఎప్పుడుపడితే అప్పుడు.. ఎవరికి పడితే వాళ్ళకి బెల్టు దుకాణాల్లో మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. దీనివల్ల గ్రామాల్లో గొడవలు జరుగుతున్న సంఘటనలు చాలానే ఉన్నాయని అంటున్నారు. ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ అధికారులు కళ్లకు గంతలు కట్టుకోవడం వలనే ఈ దందాకు అడ్డు అదుపు లేకుండా పోతుందనే ఆరోపణలు తీవ్రమవుతున్నాయి. ఉన్నత అధికారులు తక్షణమే ఈ విషయం పై స్పందించి బెల్టు షాపులను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## వైద్య రంగంలో

### సమూల మార్పులు: మంత్రి సత్య కుమార్



**విశాఖపట్నం, ఏప్రిల్ 12 క్రైమ్ కౌంటర్ న్యూస్):** తమ ప్రభుత్వం వైద్యరంగంలో సమూల మార్పులు తీసుకువస్తోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వంతో పాటు వివిధ సంస్థలు ప్రజల ఆరోగ్యం కోసం కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. ఏపీలో ఆరోగ్యశాఖను మరింత పటిష్ఠం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఈరోజు (ఆదివారం) విశాఖపట్నంలో గెయిల్ ఆర్థిక సహాయంతో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీలో దయ గ్నోసిస్ సేవలు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడారు. రాష్ట్రం లో రెడ్‌క్రాస్ సొసైటీ అనేక కార్యక్రమాలు చేస్తోందని వెల్లడించారు. గెయిల్ ఆర్థిక సహాయం తో విశాఖ పట్నం రెడ్‌క్రాస్ సొసైటీ లో దయగ్నోసిస్ సేవలు ప్రారంభించడం శుభ పరిణామమని పేర్కొన్నారు. ఈ దయగ్నోసిస్ సేవలు ఉత్తరాంధ్ర వాసులకు ఉ పయోగపడతాయని వివరిం చారు. ఏపీలో తలసీమియా, సికిల్‌సెల్ ఎనీమియా తో బాధపడు తున్నవారు రెండు వేల మందికి పైగా ఉన్నారని మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు.




## అశ్వమేధం'

### ద్వారా ఆశా భోంస్లేతో నాకు ప్రత్యేక అనుబంధం: బాలకృష్ణ

**అమరావతి, ఏప్రిల్ 12 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రసిద్ధ గాయని ఆశా భోంస్లే (92) తుది శ్వాస విడిచారు. నిన్న (శనివారం) సాయంత్రం ఆమె అస్వస్థతకు లోనయ్యారు. ఛాతిలో ఇన్ఫెక్షన్ సోకడంతో ఆమెను ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆస్పత్రిలో చేర్పించగా ఈరోజు (ఆదివారం) తుదిశ్వాస విడిచారు. ఆమె మృతిపై ప్రమఖ నటుడు, తెలుగుదేశం హిందూపురం ఎమ్మెల్యే నందమూరి

2 లో

### అమెరికా నౌకాదళాన్ని

## ఆదేశించిన ట్రంప్!

**వాషింగ్టన్/ఇస్లామాబాద్: ఏప్రిల్ 12 క్రైమ్ కౌంటర్ న్యూస్):** పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు మళ్లీ కమ్ముకున్నాయి. అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలం కావడంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా సంచలన నిర్ణయం తీసుకున్నారు. హోర్ముజ్ జలసంధి లోకి ప్రవేశించే అన్ని నౌకలను అడ్డుకోవాలని అమెరికా నౌకాదళాన్ని ఆయన ఆదేశించారు. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో రెండు రోజుల పాటు జరిగిన శాంతి చర్చలు ఎటువంటి ఫలితం లేకుండా ముగిసిన సంగతి తెలిసిందే. అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి. వాన్స్ చర్చల నుంచి నిష్క్రమించడంతో పరిస్థితి తీవ్రరూపం దాల్చింది. 'ఇరాన్ కావాలనే హోర్ముజ్ జలసంధి



ని తెరిచేందుకు నిరాకరించింది. వారి వైఖరి వల్ల ప్రపంచవ్యాప్తంగా బాధ, అశాంతి నెలకొన్నాయి' అని ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో మండిపడ్డారు.

ట్రంప్ తాజా ఆదేశాల ప్రకారం అమెరికా నౌకాదళం ఇకపై హోర్ముజ్ జలసంధి లోకి వెళ్లే సముద్ర రాకపోకలను నియంత్రించే అవకాశం ఉంది.

2 లో

## ఆశా భోంస్లే మృతిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ నివాళి

ప్రముఖ గాయని శ్రీమతి ఆశా భోంస్లే కన్నుమూశారని తెలిసి చింతించానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఆశాజీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. మధుర గాయనిగా సుదీర్ఘ కాలం హిందీతోపాటు మరాఠీ, తెలుగు, బెంగాలీ వంటి భాషల్లో సినీ గీతాలు ఆలపించారని కొనియాడారు. పాశ్చాత్య సంగీత శైలి గీతాలను ఆలపించి ఒక తరం యువతను ఉర్రూతలూగించారని అన్నారు. దమ్ మారో దమ్, చురా లియా హై తుమ్నే, ఇన్ అంకో కి మస్తీ, రాధా కైసే న జలే ఇలాంటి గీతాలతో సినీ, సంగీతాభిమానులను అలరించారని కీర్తించారు. తెలుగులో ఆశాజీ పాడిన గీతాలు తక్కువే అయినా హిందీ గీతాలతో తెలుగు రాష్ట్రాల్లో సుపరిచితమేనని చెప్పారు. ఆశా భోంస్లే కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.ఆశా భోంస్లే పాట రూపంలో జీవించే ఉంటారు: నారా లోకేశ్

భారతీయ భాషల్లో 80 ఏళ్ల పాటు తన సుమధుర స్వరంతో వీనుల విందైన పాటలు అందించిన లెజెండరీ సింగర్ ఆశా భోంస్లే అని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ కొనియాడారు. ఆశాజీ భౌతికంగా మనకు దూరమైనా ఆమె పాట రూపంలో జీవించే ఉంటారని కీర్తించారు. మహా గాయని మృతి పట్ల తన ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నానని నారా లోకేశ్ పేర్కొన్నారు

## అమెరికా నౌకాదళాన్ని ఆదేశించిన ట్రంప్!

అంతర్జాతీయ జలాల్లో ప్రయాణిస్తూ, ఇరాన్‌కు 'ట్రాన్సిట్ టోల్' (పన్నులు) చెల్లించే ఏ నౌకనైనా అమెరికా మిలిటరీ అడ్డుకునే యత్నం చేయనుంది. అరేబియా సముద్రంలో ఇప్పటికే సిద్ధంగా ఉన్న ఖూూ గెరాల్డ్ ఫోర్డ్, ఖూూ అబ్రహం లింకన్ విమాన వాహక నౌకలు ఈ దిగ్బంధనంలో కీలక పాత్ర పోషిస్తాయా అన్నది తేలాల్సి ఉంది. మరోవైపు ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఎస్మాయిల్ బాకాయిూ ఈ పరిణామాలపై స్పందించారు. అమెరికా పెడుతున్న 'అహేతుకమైన డిమాండ్ల' వల్లే చర్చలు ఆగిపోయాయని ఆయన ఆరోపించారు. దేశ ప్రయోజనాల కోసం దౌత్యంతో పాటు ఏ రకమైన సాధనాలనైనా ఉపయోగిస్తామని స్పష్టం చేశారు. యుద్ధ నష్టపరిహారం, ఆంక్షల తొలగింపు వంటి విషయాల్లో తాము రాజీపడే ప్రసక్తే లేదని ఇరాన్ తేల్చిచెప్పింది.

హోర్ముజ్ జలసంధి అనేది ప్రపంచ చమురు సరఫరాలో దాదాపు 20 శాతం వాటా కలిగిన అత్యంత కీలకమైన మార్గం. ఇక్కడ అమెరికా విధిస్తున్న దిగ్బంధనం వల్ల ముడి చమురు ధరలు ఆకాశాన్ని తాకే ప్రమాదం ఉంది. ఇప్పటికే చమురు ధరలు బ్యారెల్‌కు 110 డాలర్ల దిశగా పరుగులు తీస్తున్నాయి. ట్రంప్ తీసుకున్న ఈ కఠిన నిర్ణయం ఇరాన్‌ను ఆర్థికంగా దెబ్బతీయడమే లక్ష్యంగా కనిపిస్తోంది. అయితే, ఇరాన్ కూడా వెనక్కి తగ్గకపోవడంతో గల్ఫ్ ప్రాంతంలో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఆందోళన ప్రపంచ దేశాల్లో వ్యక్తమవుతోంది.

## ఒంగోలులో కృష్ణ బలిజ సంఘం రాష్ట్ర మహాసభకు ముఖ్య అతిథిగా మద్దులూరి



**ఒంగోలు ఏప్రిల్ 12 (క్రైమ్ కౌంటర్):** ఆంధ్రప్రదేశ్ కృష్ణ బలిజ సంఘం 14వ రాష్ట్ర మహాసభలు ఆదివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణ బలిజ సమాజ ఐక్యత, అభ్యున్నతి, విద్యా ప్రగతి, యువత సాధికారతే సంఘం ప్రధాన లక్ష్యాలుగా ఉండాలని అన్నారు. సమాజం ఐక్యంగా ఉంటే ఏ లక్ష్యమైనా సాధించవచ్చని పేర్కొన్నారు. యువతకు విద్యా, ఉపాధి రంగాల్లో మరింత అవకాశాలు కల్పించేందుకు సంఘాలు కృషి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా నాయకులు బాధ్యతగా వ్యవహరించాలని, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కృష్ణ బలిజ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధ్యక్షులు తిర్లుక వాసు, అలాగే సంఘానికి చెందిన పలువురు నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## 7 లక్షల కోట్ల' వైసీపీ నేత అరెస్ట్

**ఏప్రిల్ 12 క్రైమ్ కౌంటర్ న్యూస్):** కళ్యాణదుర్గం, తన బ్యాంకు ఖాతాలో రూ.7 లక్షల కోట్లు ఉన్నాయని నమ్మించి, పలువురిని మోసగించిన వైసీపీ నాయకుడు ఎర్రిస్వామిని అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పోలీసులు అరెస్టు చేశారు. ఎర్రిస్వామి మోసాలపై ఈ నెల 10న 'నా బ్యాంకు ఖాతాలో రూ.7 లక్షల కోట్లు ఉన్నాయ్' శీర్షికన 'ఆంధ్రజ్యోతి' ప్రధాన సంచికలో కథనం ప్రచురితమైంది. దీంతో యూనియన్ బ్యాంకు పేరిట నకిలీ డాక్యుమెంట్లు సృష్టించినందుకు ఆ బ్యాంకు కళ్యాణదుర్గం బ్రాంచి మేనేజర్ ప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు శనివారం కళ్యాణదుర్గం మండలం ఒంటిమిద్దె గ్రామానికి చెందిన ఎర్రిస్వామిని అరెస్టు చేశారు. ఎర్రిస్వామిని విచారిస్తున్నామని సీఐ హరినాథ్ చెప్పారు. ఈ కేసులో ఎర్రిస్వామితోపాటు ఇతరుల హస్తం ఉందని భావిస్తున్నామని, వారిపైనా కేసు నమోదు చేస్తామని తెలిపారు. బాధితులు ముందుకువచ్చి ఫిర్యాదు చేస్తే న్యాయం చేస్తామన్నారు.

## అశ్వమేధం' ద్వారా ఆశా భోంస్లేతో నాకు ప్రత్యేక అనుబంధం: బాలకృష్ణ

బాలకృష్ణ నివాళులు అర్పించారు. ఆశా భోంస్లే మృతిపై విచారం వ్యక్తం చేస్తున్నానని పేర్కొన్నారు.ఏడు దశాబ్దాల సంగీత ప్రయాణం ఆశా భోంస్లేదని కొనియాడారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని తెలిపారు. అజరామర గాత్రంతో సంగీత ప్రియులను ఆశా భోంస్లే అలరించారని కీర్తించారు. అనేక భారతీయ భాషల్లో వేలాది వైవిధ్యభరిత గీతాలను ఆమె ఆలపించారని ప్రశంసించారు. అశ్వమేధం చిత్రం ద్వారా ఆశా భోంస్లేతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తుచేసుకున్నారు. ఓపీ నయ్యర్, ఆర్డీ బర్మన్‌తో కలిసి అద్భుతమైన ఎవర్‌గ్రీన్ పాటలు ఇచ్చారని తెలిపారు. పద్మ విభూషణ్ సహా అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులు ఆమెకు దక్కాయని చెప్పారు. ఆశా భోంస్లే మృతి సంగీత ప్రపంచానికి తీరని లోటని నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం కలకలం



**వేటపాలెం ఏప్రిల్ 12 (క్రైమ్ కౌంటర్):** వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ పరిధిలోని సమైక్య నగర్ సమీపంలో రైల్వే ట్రాక్ అవతల గుర్తుతెలియని మృతదేహం కనిపించడం స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వేటపాలెం ఎస్సై జనార్ధన్ ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం, మృతుడు సుమారు 45 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల వ్యక్తిగా భావిస్తున్నారు. ఆయన చొక్కా, నిక్కరు ధరించి ఉండగా, కళ్లజోడు కూడా పెట్టుకొని ఉన్నట్లు గుర్తించారు. మృతి చెంది సుమారు రెండు రోజులు అయి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతుడి వివరాలపై ఎవరైనా సమాచారం ఉంటే వేటపాలెం ఎస్సై జనార్ధన్‌ను 9121102146 నంబర్‌లో సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## మానుకొండకు నివాళు లర్పించిన జూనియర్ కోడెలా



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** నరసరావుపేట నియోజకవర్గం నరసరావుపేట రూరల్ మండలం ఎలమంద గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మానుకొండ కోటేశ్వరరావు దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరాం . కార్యక్రమంలో కార్యకర్తల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## చీరాలలో యువతకు వాలీబాల్ కిట్స్ పంపిణీ చాట్రాసి ఫౌండేషన్




**చీరాల ఏప్రిల్ 12 (క్రైమ్ కౌంటర్):** చాట్రాసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చీరాల నియోజకవర్గంలోని ఆమోదగిరిపట్నం పరిధికి చెందిన యువతకు వాలీబాల్ కిట్స్ ను పంపిణీ చేశారు. యువత అభ్యర్థనపై రామకృష్ణపురం క్యాంప్ కార్యాలయంలో ఫౌండేషన్ చైర్మన్ చాట్రాసి రాజేష్ కిట్స్ ను అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఎప్పుడైనా అవసరమైన సహాయం కోసం తనను సంప్రదించాలని సూచించారు. వాలీబాల్ వంటి క్రీడలు శారీరక దారుఢ్యాన్ని, చురుకుదనాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక యువత, నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు దీవెనలు అందించిన జూనియర్ కోడెలా






**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** పల్నాడు జిల్లా నరసరావుపేట కాకతీయ నగర్ ఎస్.వి గ్రౌండ్ ఫంక్షన్ హాల్ లో తెలుగుదేశం పార్టీ నాయకులు కొల్లి నరసింహారావు శివ నాగేంద్రమ్మ ల కుమార్తె దివ్యశ్రీ, గోపికృష్ణల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరాం ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## వివాహ మహోత్సవానికి హాజరైన జూనియర్ కోడెలా





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు :** పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గం లోని రోశీపిచర్ల మండలం ఆరేపల్లి గ్రామం లో తెలుగుదేశం పార్టీ నాయకులు నెల్లూరు హనుమంతరావు లక్ష్మీ నరసింహ కుమార్తె అనూష, వెంకట కోటేశ్వరరావు ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరాం ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారీగా పెరిగిన నిమ్మకాయల ధర!

**ఏప్రిల్ 12 క్రైమ్ కౌంటర్ న్యూస్):** వేసవి సీజన్ ప్రారంభం కావడంతో రాష్ట్రంలో నిమ్మకాయల ధరలు అమాంతం పెరిగిపోయాయి. ఇటీవల కేజీ రూ.30గా ఉన్న నిమ్మ ధర ఇప్పుడు ఒక్కసారిగా పెరిగి రూ.130 నుంచి 135 పలుకుతోంది. అయితే రేట్లు పెరిగినా వాతావరణ మార్పులతో దిగుబడి తగ్గిపోయిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. గతంలో ఎకరాకు 40 బస్తాలు వచ్చేదని, ఇప్పుడు 15 బస్తాలు కూడా రావడం లేదని వాపోతున్నారు. మరోవైపు పెరిగిన ధరలతో సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారు.



క్రైమ్ కౌంటర్ గుంటూరు

# జగన్ మూర్ఖత్వం వల్లే సీమ లిఫ్ట్ ఆగింది



**ఏప్రిల్ 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అనంతపురం క్రైం వైఎస్ జగన్ మూర్ఖత్వం, అవగాహనా రాహిత్యం వల్లే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఆగిందని మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు ఎంఎస్ రాజు అన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో శనివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. 'రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు పాలన అనుమతుల కింద రూ.3800 కోట్లు విడుదల చేస్తూ ప్రకటనలు చేశారు. దీంతో కేంద్ర జలశక్తి శాఖ, కృష్ణా రివర్ బోర్డు ఆ ప్రాజెక్టును ఆపాలని ఆదేశాలు ఇచ్చింది. డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు లేకుండా, అనుమతి లేకుండా ప్రచార ఆర్భాటంతో పనులు మొదలు పెట్టాలని చూసినందుకే ఆ ప్రాజెక్టు ఆగింది. 2014 నుంచి 2019 వరకూ రాయలసీమ ప్రాజెక్టులు, హంద్రీనీవాకు సీఎం చంద్రబాబు ప్రభుత్వం రూ.12,500 కోట్లు ఖర్చు చేసింది. 2026-27 బడ్జెట్‌లో రూ.30 వేల కోట్లను సీమ హార్టికల్చర్ హబ్‌కు కేటాయించింది. సీమ ప్రాజెక్టులు, హంద్రీనీవా పనులను 80 శాతం పూర్తి చేసిన ఘనత ఎన్టీఆర్, చంద్రబాబుకే దక్కుతుంది. రాజధాని అమరావతిపై తన స్టాండ్ ఏంటో జగన్ చెప్పాలి. గతంలో అమరావతికి ఆమోదం తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానుల పేరుతో మూడుముక్కలాట ఆడారు. తాజాగా ఇప్పుడు మావిగన్ అంటున్నారు. అధికారంలో ఉన్న ఐదేళ్లలో దీనిపై ఎందుకు మాట్లాడలేదు? పోతిరెడ్డిపాడు, హంద్రీనీవా టీడీపీ విజన్. కాదని చర్చకు వచ్చే దుమ్ము మీకు ఉందా? అమరావతి శాశ్వత రాజధానిగా, విశ్వనగరంగా ఆవిర్భవించబోతోంది. ఐదేళ్లలో ఒక్క పరిశ్రమను కూడా జగన్ సీమకు తీసుకురాలేదు. రూ.4 లక్షల కోట్ల ప్రాజెక్టులు సీమకు వస్తున్నాయి. ప్రాజెక్టులపై వైసీపీ నేతలు అబద్ధాలు చెబుతున్నారు. డ్రామాలు మానుకోవాలి. జగన్... మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డిని చంపింది, ఐదేళ్లు మభ్యపెట్టింది మీరే' రాజు స్పష్టం చేశారు.


# బయటకు రావొద్దు బాబోయ్.. రాబోయే 10 రోజులు డేంజర్ బెల్స్.

**ఏప్రిల్ 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తెలంగాణ ప్రజలకు వాతావరణశాఖ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ఎండలపై ప్రజలకు అలర్ట్ జారీ చేసింది. రాబోయే పది రోజుల పాటు ఎండలు దంచికొట్టనున్నాయని, జాగ్రత్తగా ఉండాలని వార్నింగ్ ఇచ్చింది. అత్యవసరమైతే తప్ప బయటకు రాకపోవడం మంచిదని సూచించింది. 10 రోజుల పాటు విపరీతమైన ఎండ తీవ్రత ఉంటుందని, ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయిలో నమోదవుతాయని తెలిపింది. గరిష్టంగా 44 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని, అలాగా దీనికి తోడు వడగాల్పులు బలంగా వీస్తాయని స్పష్టం చేసింది. ఈ నెల 22వ తేదీ వరకు భానుడి ప్రతాపం తీవ్ర స్థాయిలో ఉంటుందని, రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశముందని అంచనా వేసింది.

40 డిగ్రీలకు పైగా..

40 డిగ్రీల నుంచి 44 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హైదరాబాద్ వాతావరణశాఖ తెలిపింది. మధ్యాహ్నం వేళల్లో ప్రజలు బయటకు రావొద్దని సూచించింది. ఒకవేళ అత్యవసరమై బయటకు వెళితే వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలంది. వృద్ధులు, పిల్లలు, గర్భిణులు జాగ్రత్తగా ఉండాలని, ఎండలకు బయటకు వెళ్లవద్దని సూచించింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, ఇక కొన్ని జిల్లాల్లో 44 డిగ్రీల వరకు గరిష్ణ ఉష్ణోగ్రతలు ఉంటాయని హెచ్చరించింది. ఇక హైదరాబాద్‌లో 40 నుంచి 41 డిగ్రీల వరకు ఎండ తీవ్రత ఉంటుందని అంచనా వేసింది. కాగా శుక్రవారం రోజు నల్లగొండ జిల్లా ఘనపూర్‌లో 41.8 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. ఇక 27 జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రత నమోదైంది.

ఏపీలో అత్యధిక స్థాయిలో ఉష్ణోగ్రతలు



ఏపీలో కూడా గరిష్ఠ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. నేడు విజయనగరం, పోలవరం, ఏలూరు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లోని 19 మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశముందని తెలిపింది. ఇక 35 మండలాల్లో వడగాల్పులు, 45 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని స్పష్టం చేసింది. దాదాపు అన్ని జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగానే భానుడి ప్రతాపం ఉంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఏపీలో ఇప్పటికే భానుడి ప్రభావం ఎక్కువగా ఉంటుంది. హీట్ వేవ్‌తో పాటు ఉక్కబోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉదయం 7 గంటల నుంచి ఎండ మొదలవుతోంది. 10 గంటల తర్వాత ఎండ ప్రభావం ఎక్కువగా ఉంటుండగా.. ప్రజలకు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. దీంతో ఇళ్లల్లోనే ఉంటున్నారు. వచ్చే రెండు నెలల పాటు ఇటువంటి పరిస్థితులే ఉండనున్నాయి.

# తొలి అడుగు పడింది

**ఏప్రిల్ 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అద్దంకి, ప్రకాశం జిల్లా అద్దంకిలోని 3,4 వార్డుల్లోని ప్రజల సమస్యల పరిష్కారానికి తొలి అడుగు పడింది. అద్దంకిలో రెండు రోజుల కిందట 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' ఆధ్వర్యంలో 'అక్షరం అండగా... పరిష్కారమే అజెండాగా' కార్యక్రమాన్ని నిర్వహించగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గతంలో 3,4,5 వార్డుల పరిధిలోని కాలువ కట్టపై నివసించి, ఇప్పుడు మినీ బైపాస్ రోడ్డు నిర్మాణంతో శింగరకొండపాలెం సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కాలనీకి తరలిన మహిళలు అక్కడి సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. దీంతో ఆయన నిర్వాసితుల కాలనీలో పర్యటించి, మహిళలతో మాట్లాడారు. 'ఆంధ్రజ్యోతి' చర్చావేదికలో చెప్పిన సమస్యలనే మహిళలు మరోసారి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన మంత్రి.. ఇళ్లు నిర్మించుకుంటున్న వారికి వెంటనే బిల్లులు చెల్లించాలని అధికారులను ఆదేశించారు. మిగిలినవారు కూడా ఫౌండేషన్ వేసుకుంటే తొలి విడత బిల్లు చెల్లిస్తామన్నారు. శ్మశానానికి స్థలం కేటాయించే వరకు మునిసిపాలిటీ ఆధ్వర్యంలో మహాప్రస్థానం వాహనాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. కాలనీకి గుండ్లకమ్మ నీటిని సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టాలని మునిసిపల్ కమిషనర్ రవీంద్ర, ఏఈ లోకేశ్‌లను మంత్రి ఆదేశించారు. వీధిలైట్లు లేక ఇబ్బంది పడుతున్నామని మహిళలు చెప్పిన నేపథ్యంలో శనివారం వాటిని ఏర్పాటు చేశారు. 'అక్షరం అండగా.. పరిష్కారమే అజెండాగా' నిర్వహించిన అనంతరం రెండో రోజే మంత్రి రవికుమార్ కాలనీకి రావడం, సమస్యలపై సానుకూలంగా స్పందించడంపై ప్రజలు అనందం వ్యక్తం చేశారు.



# క్వాంటమ్‌లో అమరావతి గ్లోబల్ లీడర్: సీఎం



**అమరావతి, ఏప్రిల్ 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** క్వాంటమ్ కంప్యూటర్‌లో అమరావతి గ్లోబల్ లీడర్ అని సీఎం చంద్రబాబు అభివర్ణించారు. ఈ నెల 14న వరల్డ్ క్వాంటమ్ కంప్యూటర్ డే సందర్భంగా అమరావతి క్వాంటం వ్యాలీలో రెండు క్వాంటమ్ కంప్యూటర్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అవి పరిశోధనలకు మాత్రమే కాదని.. ప్రపంచ స్థాయి నాయకత్వానికి పునాదిగా పేర్కొన్నారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీ ప్రతిభ, సాంకేతికత, దృఢసంకల్పం కలిసే స్థలమని సీఎం స్పష్టం చేశారు. కాగా, రాష్ట్రంలో సరికొత్త చరిత్రకు శ్రీకారం చుడుతున్నామని మంత్రి లోకేశ్ 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీలో దేశంలో మొట్టమొదటిసారిగా అమరావతి క్వాంటమ్ రిఫరెన్స్ ఫెసిలిటీస్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలోనూ, గన్నవరం మేథా టవర్స్‌లోనూ పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన క్వాంటమ్ కంప్యూటర్లను, హార్డ్‌వేర్ టెస్ట్ బెడ్‌లను ప్రారంభిస్తున్నామని లోకేశ్ వెల్లడించారు.

యనమలకు సీఎం పరామర్శ

టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడిని సీఎం చంద్రబాబు పరామర్శించారు. ఇటీవల హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో యనమలకు వైద్యులు స్టంట్ వేశారు. శనివారం ఆయనకు చంద్రబాబు ఫోన్ చేశారు. ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# బాపట్లలో అర్ధరాత్రి దారుణం -అర్ ఎం పి డాక్టర్ హత్య



**అద్దంకి ఏప్రిల్ 12 (క్రైమ్ కౌంటర్):** బాపట్ల జిల్లా అద్దంకి మండలం ధర్మవరంలో శనివారం అర్ధరాత్రి దారుణ ఘటన చోటుచేసుకుంది. మేడగం కోటిరెడ్డి అనే అర్ ఎం పి డాక్టర్‌ను గుర్తుతెలియని దుండగులు ఆయన నివాసంలోనే అత్యంత క్రూరంగా హత్య చేశారు. ఈ ఘటన రాత్రి సుమారు ఒంటి గంట సమయంలో జరిగినట్లు స్థానికులు తెలిపారు.సంఘటన విషయం తెలిసిన వెంటనే పోలీసులు అప్రమత్తమై ఘటనాస్థలానికి చేరుకున్నారు. సీఐ సుబ్బరాజు తన బృందంతో అక్కడికి చేరుకుని ప్రాథమిక ఆధారాలను సేకరించారు. పరిసర ప్రాంతాలను పరిశీలించి, అనుమానాస్పద అంశాలపై దృష్టి సారించారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. హత్యకు గల కారణాలు, నిందితుల వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని అధికారులు తెలిపారు. ప్రాంతంలో భయాందోళన నెలకొనగా, పోలీసులు విచారణను వేగవంతం చేశారు.

# డీఎస్పీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న యానాది



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** ఇటీవల పెదకూరపాడు మండలం పొడపాడు గ్రామంలో జరిగినటువంటి దొంగతనం కేసులో దొంగలను చాకచక్యంగా తక్కువ రోజుల్లో పెదకూరపాడు మండల ఎస్సై గిరిబాబు టీం తో కలిసి దొంగలించబడినటువంటి బంగారు ఆభరణాలు డబ్బులు రికవరీ చేయడంలో కానిస్టేబుల్ యానాది పాత్ర ప్రాముఖ్యమైనదని నరసరావుపేట డిఎస్పి హనుమంతరావు అన్నారు .ఈ సందర్భంగా ఆదివారం డిఎస్పీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న పెదకూరపాడు పోలీస్ స్టేషన్ కు చెందిన కానిస్టేబుల్ యనాది. అవార్డు రావడం సంతోషంగా ఉందని యానాది తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐ సురేష్ ఉన్నారు.

# ఏపీలో ఒ వైపు ఎండ.. మరో వైపు వర్షాలు

**ఏప్రిల్ 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలో విభిన్న వాతావరణం నెలకొంది. ఒకవైపు తీవ్రమైన ఎండలు, మరోవైపు పిడుగులతో కూడిన వర్షాలు పడుతున్నాయి. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం రోజున 66 మండలాల్లో తీవ్ర వడగాలులు, 79 మండలాల్లో వడగాలుల ప్రభావం ఉంటుంది. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, పోలవరం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ అయ్యాయి.



# ప్రతి కార్యకర్తకూ భద్రత

- ఈ-3 కింద ఆర్థిక సాధికారత
- న్యాయబద్ధమైన ఆదాయమార్గం ఏర్పాటు
- రాజకీయాల్లో స్వచ్ఛత కోసం క్లీన్ పాలిటిక్స్
- టీడీపీ శిక్షణ తరగతుల్లో చంద్రబాబు నిర్దేశం



**అమరావతి, ఏప్రిల్ 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** టీడీపీ శ్రేణులు న్యాయబద్ధమైన ఆదాయమార్గం ద్వారా ఆర్థిక సాధికారత సాధించేందుకు ప్రత్యేకంగా ఈ -3 (ఎథికల్ ఎకానమిక్ ఎంపవర్‌మెంట్) కార్యక్రమాన్ని తీసుకొస్తున్నట్లు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు వెల్లడించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం క్లస్టర్ ఇన్‌చార్జులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. కాఫీ కబుర్లు కార్యక్రమంలో భాగంగా క్లస్టర్ ఇన్‌చార్జులతో చంద్రబాబు మాట్లాడారు. "హెరిటేజ్‌ను ఏర్పాటు చేసి ఎవిధంగా నా కుటుంబానికి నైతిక విలువలతో కూడిన ఆర్థిక సాధికారతను ఇచ్చానో, టీడీపీ కుటుంబం కోసం కూడా న్యాయబద్ధమైన మార్గంలో ఆర్థిక సాధికారత కల్పించేందుకు ఆలోచన చేస్తున్నా" అని తెలిపారు. ప్రతి కార్యకర్త ఆర్థిక బలోపేతానికి ఈ-3 కార్యక్రమం అమలు చేస్తామన్నారు. "నీతి నిజాయితీగా ఉంటేనే విలువలతో కూడిన రాజకీయాలు చేయగలుగుతాం. ప్రజల సేవ కోసం రాజకీయాలు చేయాలి తప్ప జీ వనోపాధిగా ఎంచుకోకూడదు" అని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలందరూ స్వచ్ఛమైన వాతావరణంలో నివసించాలన్న ఉద్దేశంతో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని గతంలో చేపట్టానని, అదేవిధంగా స్వచ్ఛ రాజకీయాల కోసం క్లీన్ పాలిటిక్స్‌ను ప్రోత్సహిస్తానన్నారు. క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా టీడీపీని నిలిపేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. "పాజిటివ్ పాలిటిక్స్ చేయాలి. పాజిటివ్ ఓట్లు పెంచుకోవాలి. గతానికంటే టీడీపీ ఓటు బ్యాంకు పెరగాలి" అని చంద్రబాబు స్పష్టం చేశారు. "ప్రస్తు తం రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను, ప్రత్యర్థి పార్టీ దుర్మార్గాలను మెరుగ్గా విశ్లేషించేలా అవగాహ న పెంచుకోండి. పార్టీ కార్యకర్తలకు ఎన్టీఆర్ హ యాం నుంచీ శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నాం. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతోపాటు.. ప్రభుత్వం పడుతున్న కష్టా న్ని కూడా ప్రజలకు అర్థమయ్యేలా చెప్పండి. నాడు ఐటీతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేశాను. నేడు క్వాంటమ్‌తో ఏపీని, అమరావతిని అభివృద్ధి చేసి తీరుతాను. ఈ నెల 14న క్వాంటం టెస్టింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీని ప్రారంభిస్తున్నాం. మే 15న పంటలకు నీళ్లు ఇస్తాం." అని చంద్రబాబు వివరించారు.

సోలార్ రూఫ్ టాప్ వినియోగంపై ఆరా..

"పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ కింద సోలార్ విద్యుత్తును ప్రోత్సహిస్తున్నాం. వీటి ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్తును వినియోగించుకుని మిగిలిన దాన్ని గ్రిడ్‌కు విక్రయించుకోవచ్చు. తద్వారా ఆదా యం పొందవచ్చు" అని చంద్రబాబు సూచించారు. సోలార్ రూఫ్‌టాప్ వినియోగం వల్ల ఏమైనా ఉపయోగం ఉందా అని పలువురు కార్యకర్తలను అడిగి, వారి సమాధానాలను ఆసక్తిగా తెలుసుకున్నారు.

## జగన్.. ఒక్క ఎకరానికి నీరిచ్చినట్లు చూపించినా ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తా: భూమిరెడ్డి



**ఏప్రిల్ 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అనంతపురం క్రైం, 'వైసీపీ ప్రభుత్వంలో జగన్ ఒక్క ఎకరానికి అదనంగా నీరు ఇచ్చినట్లుగాని, సీమలో ఒక్క కాలువ తీసినట్లుగాని నిరూపిస్తే శాసన మండలి సభ్యత్వానికి రాజీనామా చేస్తా' అని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సవాల్ విసిరారు. టీడీపీ అనంతపురం జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. 'రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు వైసీపీ ప్రభుత్వంలోనే ఆగింది. వైసీపీ నేతల వల్లే రాయలసీమకు అన్యాయం జరిగింది. దీనిపై చర్చకు రాయలసీమలో ఏ సెంటర్‌కైనా వస్తాం. వారు సిద్ధమా? వైసీపీ నేతలు సీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మాపై ఉంది. వైసీపీ నాయకులు సీమకు తీరని అన్యాయం చేయడమేకాకుండా కూటమి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం రూ.3550 కోట్ల వ్యయంతో హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి, కుప్పం వరకూ నీరు తీసుకెళ్లింది. రాయలసీమ అభివృద్ధికి సీఎం చంద్రబాబు కట్టుబడి ఉన్నారు. వైసీపీ తీరని ద్రోహం చేసింది' అని భూమిరెడ్డి మండిపడ్డారు.

## సామాజిక సమానత్వానికి ఆద్యుడు పూలే



**ఏప్రిల్ 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** విజయవాడ అర్బన్, దేశంలో విద్య, సామాజిక సమానత్వానికి ఆద్యుడు జ్యోతిబా పూలే అని మంత్రులు ప్రశంసించారు. పూలే ఆశయ సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. బీసీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకలను రాష్ట్ర స్థాయిలో శనివారం విజయవాడలోని తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మంత్రులు ఎస్.సవిత, కె.అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, వర్ల కుమార్ రాజా తదితరులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ మహిళా సాధికారత, మహిళా విద్యకు పూలే దంపతులు నాంది పలికారని, వారి ఆశయాల వల్లే నేడు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వంటి మహిళలు కీలక పదవుల్లో ఉన్నారని పేర్కొన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వందల ఏళ్ల క్రితమే కుల వివక్షకు వ్యతిరేకంగా స్వరమెత్తి, విద్య ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలియజేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ దేశంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, ముఖ్యంగా విద్య, సామాజిక సమానత్వం కోసం పోరాడిన తొలి మహనీయుడు పూలే అన్నారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ ఆయన పోరాటం సమాజంలో సమానత్వానికి బాటలు వేసిందన్నారు. అనంతరం సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేసిన 11 మందికి మహాత్మా పూలే రాష్ట్ర స్థాయి పురస్కారాలను అందజేశారు. బీసీ కార్పొరేషన్ చైర్మన్లను సత్కరించారు.


# అడ్డంకులు తొలగాలి.. నీరు పారాలి!

**పోలవరానికి లైన్ క్లియర్ చేయండి**

**చంద్రబాబు ఆకాంక్ష మేరకు గోదావరి పుష్కరాలకు ముందే తొలిదశ పూర్తి**

**త్వరలోనే రూ.3800 కోట్లు విడుదల**

**రాష్ట్ర అధికారులతో కేంద్ర జలశక్తి కార్యదర్శి కాంతారావు సమీక్ష**



**అమరావతి, ఏప్రిల్ 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పోలవరం ప్రాజెక్టుకు ఉన్న ప్రధాన అడ్డంకులను తొలగించాలని కేంద్ర జలశక్తి శాఖ పరిధిలోని ఇతర శాఖలకు కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి వీఎల్ కాంతారావు సూచించారు. సీఎం చంద్రబాబు ఆకాంక్షల మేరకు గోదావరి పుష్కరాలకు ముందే నీరు పారాలని పేర్కొన్నారు. పోలవరం పనులకు తరచూ 'స్టాప్‌వర్క్' ఆర్డర్ సమస్య ఎదురుకాకుండా ఉండేలా జలశక్తి, అటవీ పర్యావరణ శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రాజెక్టు తొలిదశలో 41.15 మీటర్ల కాంటూరుకు ముంపు సమస్య ఎదురు కాబోదని అధికారులు స్పష్టం చేస్తున్నా.. తెలంగాణ, ఒడిశా రాష్ట్రాలతో ముంపు సమస్యపై మరింత లోతైన అధ్యయనం చేయాలని జలశక్తి, కేంద్ర జలసంఘం, వాప్కోస్, పీపీఏ అధికారులకు స్పష్టం చేశారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం తొలిదశలో 41.15మీ. కాంటూరు వరకు నీటిని నిల్వ చేసేందుకు వీలుగా అన్ని అనుమతులు వచ్చేలా చూడాలని సూచించారు. ప్రాజెక్టు తొలిదశను వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్న నేపథ్యంలో.. ఇప్పటి నుంచే అన్ని అనుమతులూ వచ్చేలా చూడాలని ఆదేశించారు. భూసేకరణ, సహాయ పునరావాస కార్యక్రమాల అమలులోనూ ఆఖరి నిమిషం వరకు ఆగకుండా.. నెలవారీ లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. ఈ బాధ్యతలను జలశక్తి పరిధిలోని భూసేకరణ, సహాయ పునరావాస కమిషనర్ తీసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. ఈసీఆర్‌ఎఫ్‌తో సహా ఇతర ప్రధాన డ్యాముల నిర్మాణ పనులపై రోజువారీ పరిశీలన చేయాలని వాపో?స్‌ను కాంతారావు ఆదేశించారు.

పనులు జరుగుతున్నప్పుడే..

ఇప్పటిదాకా పోలవరం పనులు జరిగిన తర్వాత క్వాలిటీ కంట్రోల్‌పై ప్రాజెక్టు అథారిటీ, వాప్కోస్ నివేదికలు ఇస్తున్నాయని కాంతారావు తెలిపారు. కానీ, ఇకపై పనులు జరుగుతున్న సమయంలోనే ప్రత్యక్షంగా పరిశీలించి.. తప్పొప్పులను అప్పటికప్పుడే సరిచేయాలంటూ వాపో?స్‌కు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు పోలవరం ప్రాజెక్టుపై శనివారం శ్రమశక్తి భవన్‌లో రాష్ట్ర జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్, పోలవరం ప్రాజెక్టు భూసేకరణ, సహాయ పునరావాస కమిషనర్ ప్రశాంతి, ఇంజనీర్ ఇన్ చీఫ్ నరసింహామూర్తితో కాంతారావు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పీపీఏ, వాప్కోస్, సీఎ?సఎంఆర్ఎస్, కేంద్ర జలసంఘం అధికారులు పాల్గొన్నారు. పోలవరం పనుల ప్రగతిపై సంతృప్తి వ్యక్తం చేసిన కాంతారావు.. భూసేకరణ, సహాయ పునరావాసానికి బడ్జెట్‌లో రూ.3,800 కోట్లు విడుదల కానున్నాయని వెల్లడించారు. గడచిన ఐదేళ్లలో నిర్వాసితులకు పరిహారం చెల్లించలేదని, ఇటీవల నిర్వాసితుల ఖాతాల్లో రూ.లక్షలు జమ కావడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయని ప్రశాంతి వివరించారు. భూసేకరణ, సహాయ పునరావాస కార్యక్రమాలకు సంబంధించి తరచూ సమీక్షలు నిర్వహించాలని సాయిప్రసాద్ కోరారు.

సందేహాలకు తావు లేకుండా..

పోలవరం పనులను కేంద్ర ఖనిజ, మృత్తికా పరిశోధన సంస్థ పరిశీలించి నివేదికలు ఇవ్వాలని కాంతారావు సూచించారు. పోలవరం ముంపు మండలాలపైనా సందేహాలను నివృత్తి చేయాల్సి ఉంటుందన్నారు. దీనికిగాను ఒడిశా, తెలంగాణల్లో కొండచరియల నుంచి వచ్చే జలాలను, వాగులు, వంకల్లోని నీళ్లను సైతం నిశితంగా లెక్కించేలా అధ్యయనాలు చేయాలని సూచించారు.

ఆ రాష్ట్రాలకు ముప్పులేదు!

పోలవరం నిర్మాణంతో తెలంగాణ, ఒడిశా రాష్ట్రాలకు ముంపు ముప్పేమీ లేదన్న విషయాన్ని తార్కికంగా వివరించాలని కాంతారావు తెలిపారు. భద్రాచలం సహా తెలంగాణలోని ఏ ప్రాంతానికీ పోలవరం ప్రాజెక్టు కారణంగా ఎలాంటి నష్టమూ ఉండదన్నారు. దీనికిగాను ఎన్ని అధ్యయనాలైనా చేయాలని, ఖర్చుకు వెనుకాడాల్సిన అవసరం లేదని కూడా వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలన్నీ రాష్ట్ర జల వనరుల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ.. ప్రాజెక్టు నిర్మాణానికి ఉన్న అడ్డంకులను తొలగించాలన్నారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నాటికి పోలవరం తొలిదశ పనులు పూర్తయ్యేలా అన్ని అనుమతులు రావాల్సిందేనని కేంద్ర ప్రభుత్వ సంస్థలకు ఆయన స్పష్టం చేశారు.

## వైద్యులంతా సభ్యులుగా చేరాలని విజ్ఞప్తి

**ఏప్రిల్ 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** గుంటూరు మెడికల్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యుల సంఘం (ఏపీ జీడీఏ) నూతన వెబ్‌సైట్‌ను శనివారం ప్రారంభించారు. గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రిలో వెబ్‌సైట్‌ను ప్రారంభించిన ఏపీ జీడీఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జయధీర్, తొలి సభ్యత్వ కార్డును గుంటూరు వైద్య కళాశాల ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుజ్ఞాన్ బందారుకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జయధీర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యుల సంఘం చరిత్రలో తొలిసారిగా వెబ్‌సైట్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రభుత్వ సర్వీసులో ఉన్న డాక్టర్లు తప్పనిసరిగా అసోసియేషన్‌లో సభ్యులుగా చేరాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




# ఆడ శిశువును ప్రసవించి.. అక్కడే వదిలి వెళ్లిన మహిళ

**ఏప్రిల్ 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** విజయవాడ(కృష్ణలంక), పబ్లిక్ టాయిలెట్‌లో ఓ మహిళ ఆడ శిశువుకు జన్మనిచ్చి, బిడ్డను అక్కడే వదిలి వెళ్లింది. విజయవాడలోని కృష్ణలంక పోలీసుస్టేషన్‌కు కూతవేటు దూరంలో జాతీయ రహదారి పక్కనున్న మరుగుదొడ్డిలో శనివారం తెల్లవారుజామున జరిగిందీ దారుణం. మరుగుదొడ్డిలోనే శిశువును వదిలి, బకెట్ అడ్డుగా పెట్టి మహిళ వెళ్లిపోయింది. ఉదయం 6 గంటలకు శుభ్రం చేసేందుకు వచ్చిన శానిటరీ సిబ్బంది పసికందును చూసి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు శిశు సంరక్షణ(ఆశా) సిబ్బందిని పిలిపించి శిశువును పాత ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యం చేయిస్తున్నారు. మహిళ పంజాబీ డ్రెస్ ధరించి పొట్టిగా ఉన్నట్లు సులభ కాంప్లెక్స్ నిర్వహిస్తున్న



వలపర్ల రాధా తెలిపారు. సీసీ టీవీ ఫుటేజీ ఆధారంగా మహిళను తీసుకొచ్చిన ఆటోడ్రైవర్‌ను పోలీసులు విచారిస్తున్నట్లు తెలిసింది. మహిళ అదే ఆటోలో రైల్వేస్టేషన్‌కు వెళ్లి రైలు ఎక్కి ఎటో వెళ్లిపోయినట్లు సమాచారం

# క్రైం కౌంటర్ ప్రకాశం

సోమవారం 13 ఏప్రిల్ 2026


# హాస్టల్ వార్డెన్ లపై ఎమ్మెల్యే ఇంటూరి సీరియస్



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,** ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్ లో సమస్యలు, సిబ్బంది పనితీరుపై ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకస్మిక తనిఖీలను మొదలుపెట్టారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా, వారికి అన్ని సౌకర్యాలు సక్రమంగా అందేలా చర్యలను తీసుకుంటున్నారు. పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్, పక్కనే ఉన్న టి ఆర్ ఆర్ కళాశాల బాలికల హాస్టళ్లను ఆయన ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థులతో మాట్లాడారు. వసతులు, సౌకర్యాలను పరిశీలించారు. తనిఖీ సమయంలో రెండుచోట్ల వార్డెన్లు విధుల్లో లేకపోవడంపైఆయన సీరియస్ అయ్యారు. సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్ లో అపరిశుభ్ర వాతావరణాన్ని గమనించారు. పరిసరాలు ఇలా ఉంటే విద్యార్థులకు జబ్బులు రావా అని వార్డెన్ ను నిలదీశారు. ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని ఆదేశించారు. మెనూ ప్రకారం తమకు ఆహారం పెట్టడం లేదని విద్యార్థులు ఆయనకు చెప్పారు. ప్రస్తుతం ఉన్న రూములు సరిపోవటం లేదని, చిన్న రూముల్లో 8 మంది ఉండాల్సి వస్తోందని అన్నారు. ప్రభుత్వం అందించిన వాటర్ కూలర్ ను వెంటనే బిగించి అందుబాటులోకి తేవాలని సూచించారు. టిఆర్ఆర్ కాలేజీ ఆవరణలో బాలికల హాస్టల్ ను ఆయన తనిఖీ చేశారు. అక్కడ మెనూ పాటించడం లేదని విద్యార్థులు ఆయనకు చెప్పారు. ఆదివారం ఉదయశీ మెనూ ప్రకారం అల్పాహారంలో గుడ్డు ఇవ్వలేదని, కూరలు చాలినంత పెట్టడం లేదని ఫిర్యాదు చేశారు. హాస్టల్ లో పరిస్థితులను గమనించాక, వార్డెన్లపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కొద్దిరోజుల క్రితం ఇదే హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి, పద్ధతి మార్చుకోవాలని సూచించినప్పటికీమీలో మార్పు రాలేదని అసహనం చెందారు. అక్కడినుంచే జిల్లా అధికారులతో ఫోన్లో మాట్లాడారు. ఎక్కువమంది విద్యార్థినులు హాస్టల్ లో ఉంటున్నట్లు అటెండెన్స్ ఎందుకు వేశారని వార్డెన్లను ప్రశ్నించారు. ఇదే లాస్ట్ వార్నింగ్. ఈసారి క్షమించడం ఉండదు. యాక్షన్ తప్పదు అని ఆయన వారిని గట్టిగా మందలించారు.

## నూతన గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న.. పువ్వాడి వెంకటేశ్వర్లు,మన్నం రమణయ్య



**పామూరు, ఏప్రిల్ 12, క్రైం కౌంటర్** స్థానిక పువ్వాడి అపార్ట్మెంటులో కస్టర్ ఇంచార్జ్ గోళ్ళ వీరబాబు నూతన గృహప్రవేశ కార్యక్రమం మాజీ మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, కంబాలదీన్నే గ్రామ కమిటీ అధ్యక్షుడు మన్నం రమణయ్య, పామూరు కస్టర్ 11. 12 ఇన్చార్జిలు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి,గుంటుపల్లి శ్రీనివాసులు , టిడిపి నాయకులు పువ్వాడి రామారావు మండల యూత్ ఉపాధ్యక్షులు రాయవరపు శ్రీకాంత్ తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

## పుష్కరాలు అంద జేత

**ఒంగోలు క్రైశీకౌంటర్ ప్రతినిధి,** ఎల్సిఈఎస్జాతీయ ఆధ్యాత్మిక కళానిలయం ఆధ్వర్యంలోకరవదివివేకానంద విద్యా ప్రాంగణంలోజాతీయ .. సెక్రెటరీ బుచ్చేశ్వర్ రావు ఆధ్వర్యంలో 45 మంది బాధలకు బాల పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా షేక్ సిద్ధాంభి నేషనల్ డైరెక్టర్ ఇండస్ట్రియల్ రిలేషన్స్ వర్కర్స్ బోర్డ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆధ్యాత్మిక రంగాల్లో కృషి చేస్తున్న పలువురికి సేవా పురస్కారాలను అందజేశారు.


ఈ కార్యక్రమంనకు వివేకానంద విద్యా విహార్ డైరెక్టర్ రఘుప్రదీప్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి షేక్ సిద్ధాంభి మాట్లాడుతూ చిన్నారులకు పురస్కారాలు అభివృద్ధికి ఎంతగానోదోహదపడతాయని చెప్పారు. చదువుతోపాటు ఇతరత్రా రంగంలో ప్రతిభ చూపుతున్న వారిని గుర్తించి ఎల్సిఈఎస్ కళానిలియం సెక్రటరీ బుచ్చేశ్వర్ రావు. ఆధ్వర్యంలో పురస్కారాలు అందజేయటం ద్వారా చిన్నారుల్లో ఉండే సృజనాత్మకతను పెంచేందుకు ఉపయోగపడుతుందనితెలియ జేశారు. ప్రతి ఒక్కరూ బాల్యం నుండి సృజనాత్మకతను వారి ఆలోచన విధానాన్ని పెంచుకోవాలని కోరారు. ఫౌండేషన్ సెక్రెటరీ బుచ్చేశ్వర్ రావు మాట్లాడుతూ చిన్నారులు ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వారికి చదువుతోపాటు విలువలను నేర్పవలసిన అవసరం ఉన్నదని ఆయన వివరించారు. ప్రాథమిక స్థాయి నుండి చిన్నారుల్లో సంస్కారం ధర్మ పరిరక్షణ గురించి తెలియజేయాల్సిన అవసరం ఉన్నదని కోరారు. పురస్కారాలను చిన్నారులకు అందజేస్తామని అన్నారు మరో గౌరవ అతిథి ప్రముఖ వైద్యులు మల్లికార్జునరావు మాట్లాడుతూకరవది ప్రాంతాల్లో చిన్నారులను ప్రోత్సహించేందుకు ముందుకు వచ్చిన బుచ్చేశ్వర్ రావు. నువ్వు ప్రతి ఒక్కరూ అభినందించాలని అన్నారు. వారితో నాకు 8 సంవత్సరాలుగా మంచి పరిచయం ఉండదని గతంలో వారు నిర్వహించిన కార్యక్రమాలకు తాను హాజరు కావడం జరిగిందని అన్నారు. ఇంతటి మంచి కార్యక్రమాలలోతాను పాల్గొనడం చాలా సంతోషాన్నిచ్చిందని చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన రఘు ప్రదీప్ మాట్లాడుతూ చిన్నారుల ప్రతిభను గుర్తించి వారికి ప్రశంసా పత్రాలు మెడల్స్ షీల్డ్ అందజేయడం ద్వారా వారిలో ఉండేటువంటి నైపుణ్యాన్ని వెలికి తీయవచ్చని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే చిన్నారులను ప్రోత్సహిస్తూ వారిని గుర్తించి ఇటువంటి మంచి బాల పురస్కారాల లాంటి వేడుకలను జరపటం ద్వారా చిన్నారులకు ఎంతగానో ఉపయోగపడతాయని వారిలో ఎంతో ఆత్మవిశ్వాసం పెరుగుతుందనితెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొలకలూరు రవిబాబు డాక్టర్ మద్దాలి మాధవరావు డా మధుర శ్రీ బెజగం రవికుమార్ సరికొండ రమాదేవి,.పి వెంకటకృష్ణ .డా నూతక్కి పూర్ణ ప్రజ్ఞాచారి తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాద బాధితులకు 'పీఎం-రాహత్' అండ

**అమరావతి, ఏప్రిల్ 12 క్రైమ్ కౌంటర్ న్యూస్):** రోడ్డు ప్రమాదాల్లో గాయపడినవారికి నగదు రహిత వైద్య సహాయం అందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'పీఎం–రాహత్' పథకాన్ని, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ద్వారా అమలు చేయడానికి అవసరమైన చర్యలు పూర్తి కావొచ్చాయని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఈమేరకు శనివారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. రోడ్డు ప్రమాదాల బాధితులకు గోల్డెన్ అవర్‌లో రూ. 1.5 లక్షల వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు ఉద్దేశించిన పీఎం రాహత్ పథకాన్ని ట్రస్టు అనుబంధ గుర్తింపు పొందిన ఆర్థో, పాలీట్రామా సేవలు అందుబాటులో ఉన్న 687 నెట్‌వర్క్, 17 ప్రభుత్వాసుపత్రుల్లో అమలు చేస్తున్నామని చెప్పారు.

## బొడ్డు, ఎలికా వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న దారపనేని



**పామూరు, ఏప్రిల్ 12, క్రైం కౌంటర్** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని జంగాలపల్లి గ్రామ వాస్తవ్యులు వెంకటేశ్వరరావు శ్రీమతి రవీంద్రమ్మ దంపతుల ప్రథమ పుత్రుడు వినోద్ కుమార్, సి ఎస్ పురం మండలం కోవిలంపాడు గ్రామ వాస్తవ్యులు ఎలుక వెంగయ్య శ్రీమతి వరలక్ష్మీ దంపతుల ప్రథమ పుత్రిక లక్ష్మీ సౌభాగ్యవతి వెంకట నాగమణి ల వివాహ వేడుకలు ఆదివారం ప్రకాశం జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ కు అత్యంత సన్నిహితులైన బొడ్డు వారి వివాహ వేడుకలలో దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ



వివాహ వేడుకలలో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ ఎన్నికల పెదమాల కొండయ్య, తూర్పు కోడిగుడ్లపాడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దారపనేని రాజేంద్రప్రసాద్, మానం వెంగళరావు (రెడ్డి) చెనికల కొండయ్య (పెద్దాయన) చెనికల ప్రభాకర్, బొడ్డు దానమయ్య, చెనికల రసూల్ అండ్ సన్స్, మానం కిరణ్, చెనికల మాధవ, బొడ్డు సుధాకర్ అండ్ బ్రదర్స్, బొడ్డు వారి కుటుంబ సభ్యులు, చెనికల వారి కుటుంబ సభ్యులు, మానం వారి కుటుంబ సభ్యులు, ఎలికా వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## ఫోన్లుతనిఖీ చేసిన పోలీసులు



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు క్రికెట్ బెట్టింగ్ ను నివారించుటకు పట్టణంలో పలుచోట్ల వ్యక్తుల మొబైల్ ఫోన్లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ అన్వర్ భాషా , టౌన్ ఎస్ఐ పులి శివ నాగరాజు , సిబ్బంది పాల్గొన్నారు.

## దంత వైద్యశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైం కౌంటర్ ప్రతినిధి,** పట్టణంలోని క్రిస్టియన్ పేట మొదటి లైన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన విహ దంత వైద్యశాలను కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి గారు ఆదివారం ప్రారంభించారు. వైద్యశాల లో నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. మంచి వైద్య సేవలు అందించి, మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని హాస్పిటల్ యాజమాన్యాన్ని ఆయన కోరారు.

## తుక్డే తుక్డే గ్యాంగ్‌ను పార్లమెంటుకు పంపుతున్న టీఎంసీ: మోదీ విమర్శలు



**సిలిగురి: ఏప్రిల్ 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** బెంగాల్‌లో 15 ఏళ్లుగా అధికారంలో ఉన్న టీఎంసీ తీవ్ర అవినీతి, హింస, బెదిరింపు రాజకీయాలతో అవకతవకల పాలన సాగించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాజకీయ హింస, ప్రతిపక్ష కార్యకర్తలను బెదిరించడం, భయోత్పాత వాతావరణం సృష్టించిందని చెప్పారు. విపక్ష కార్యకర్తలను లక్ష్యంగా చేసుకోవడం, కొన్ని సందర్భాల్లో హత్యలు చోటుచేసుకున్నాయని, ఇలాంటి చర్యలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కావని అన్నారు. ఈ పరిస్థితి ఇంకెంతోకాలం సాగదని, రాష్ట్ర రాజకీయ వాతావరణంలో మార్పు అవసరమని ప్రధాని పిలుపునిచ్చారు. **మే 4 తర్వాత మాదే ప్రభుత్వం** 'టీఎంసీ వాళ్లు జాగ్రత్తగా వినాలి. మే 4 తర్వాత రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తుంది. గత 15 ఏళ్లుగా టీఎంసీ ప్రతీ చర్యకు, ప్రతీ పైసాకు సమాధానం చెప్పుకోవాల్సి వస్తుంది. బెదిరించడం, భయోత్పాతం సృష్టించడం, రాజకీయ హింస, పార్టీ కార్యకర్తలను చంపడం వంటివి టీఎంసీ విధానంగా మారాయి. ఇక చాలు. బెంగాల్ ప్రజలు వీటిని సహించేందుకు సిద్ధంగా లేరు. సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ అనేది బీజేపీ మంత్రం. బెంగాల్‌లో సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, టీఎంసీ దోపిడీదారులకు ముకుతాడు వేయడం మా మంత్రం' అని మోదీ అన్నారు. తుక్డే తుక్డే గ్యాంగ్‌టీఎంసీ విభజన ఎజెండాలు జాతీయ ఐక్యత, ప్రాంతీయ భద్రతకు ముప్పుగా పరిణమిస్తున్నాయని ప్రధాని విమర్శించారు. సిలిగురి కారిడార్, ఈశాన్య ప్రాంతాల విషయంలో చేస్తున్న వ్యాఖ్యలను ఆయన ప్రస్తావిస్తూ, సిలిగురి కారిడార్‌ను విడదీస్తామని తుక్డే తుక్డే గ్యాంగ్ బెదిరిస్తోంది, అలాంటి వారిని పార్లమెంటుకు టీఎంసీ పంపుతోందని ఆరోపించారు. ఈశాన్య రాష్ట్రాలకు గేట్‌వేగా ఉన్న సిలిగురి కారిడార్ అభివృద్ధికి కేంద్రం కృషి చేస్తోందని చెప్పారు. మహిళలకు ప్రత్యేక రక్షణ బీజేపీ అధికారంలోకి వస్తే బెంగాల్‌లో జరుగుతున్న హింసాకాండ, మహిళలపై పెరుగుతున్న నేరాలను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. మహిళల రక్షణకు అవసరమైన పోలీస్ సపోర్ట్ సిస్టమ్ తీసుకువస్తామని, మహిళలపై జరుగుతున్న నేరాలపై సత్వర న్యాయాన్ని అందిస్తామని మోదీ హామీ ఇచ్చారు. రాజకీయ హింసపై విచారణకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేస్తామని, నేర, మాఫియా కార్యకలాపాల్లో ప్రమేయమున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డికి డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ బహిరంగ సవాల్!



ఏప్రిల్ 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్): నెల్లూరు, నగర కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పచ్చదనం పెంపొందించే కార్యక్రమాలపై ప్రతిపక్ష నేతలు చేస్తున్న ఆరోపణలు నెల్లూరు రాజకీయాల్లో వేడిని పెంచుతున్నాయి. ముఖ్యంగా మొక్కల పెంపకం కోసం వెచ్చిస్తున్న నిధులపై వైసీపీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ గట్టి కౌంటర్ ఇచ్చారు. నగరంలో నాటే ఒక్కో మొక్కకు రూ. 12 వేలు ఖర్చు చేస్తున్నారన్న ఎమ్మెల్సీ ఆరోపణలను రూప్ కుమార్ యాదవ్ తోసిపుచ్చారు. ఈ సందర్భంగా రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. 'కార్పొరేషన్ పరిధిలో నాటే ఒక్కో మొక్కకు రూ. 12 వేలు ఖర్చుపెట్టినట్లు నిరూపిస్తే, నేను నా పదవికి రాజీనామా చేసి, రాజకీయ సన్యాసం తీసుకుంటా. ఒకవేళ నిరూపించలేకపోతే, మీ ఆరోపణలు తప్పని ఒప్పుకొని మంత్రి నారాయణకు బహిరంగ క్షమాపణ చెప్పాలి. 12 అడుగుల ఎత్తు ఉన్న మొక్కలను నాటడంతో పాటు, వాటి సంరక్షణ బాధ్యతలను కూడా పరిగణనలోకి తీసుకుంటే కేవలం రూ. 4 వేలు మాత్రమే ఖర్చు అవుతోంది. నగర పచ్చదనం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంటే, అది చూసి ఓర్వలేకే ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. నగరంలో కనీసం రూ. 50 కోట్ల నామినేషన్ పనులు కూడా జరగలేదు. మున్సిపల్ చట్టం ప్రకారమే పన్నుల వసూలు జరుగుతోందని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా అసత్య ప్రచారాలు మంచిది కాదు. అవగాహన లేకుండా రాజకీయ లబ్ధి కోసం అవాస్తవ ఆరోపణలు చేస్తే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు' అని అన్నారు.

## రెండు రోడ్డు ప్రమాదాలు.. ఒకరి మృతి, 15 మందికి గాయాలు.




ఏప్రిల్ 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్): పల్నాడు: జిల్లాలో ఆదివారం తెల్లవారుజామున రెండు రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఓ ప్రమాదంలో ఒకరు ప్రాణాలు కోల్పోగా.. మరో ఘటనలో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. రాజుపాలెం మండలం అనుపాలెం వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి కాలువలో పడిపోయింది. ఈ ప్రమాదంలో భార్య అంకమ్మ(38) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. భర్త వెంకయ్య తృటిలో తప్పించుకున్నాడు. దంపతులిద్దరూ గుంటూరులో వివాహానికి వెళ్లి వస్తుండగా ప్రమాదం జరిగింది. బాధితులది రాజుపాలెం మండలం అంచులవారిపాలెంగా పోలీసులు గుర్తించారు.సత్తెనపల్లి మండలం నందిగం క్రాస్ రోడ్డు వద్ద మరో ప్రమాదం చోటు చేసుకుంది. అదుపుతప్పిన బొలెరో ట్రక్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 15 మందికి గాయాలు అయ్యాయి. అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు, ఇతర వాహనదారులు వెంటనే 108, పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడికి చేరుకుని స్థానికుల సహాయంతో బాధితులను ఆస్పత్రికి తరలించారు పోలీసులు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. నర్సాపురం నుంచి సత్తెనపల్లి వెళ్తుండగా బొలెరో ట్రక్ ప్రమాదానికి గురైంది. మత్స్యకారులంతా ముప్పాళ్ల మండలం దమ్మాలపాడు చెరువులో రొయ్యలు పట్టేందుకు వెళ్తుండగా ప్రమాదం జరిగింది.

## ఇన్వెస్టర్లను భయపెట్టేందుకే 'మావిగన్': ఏబీవీ



ఏప్రిల్ 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్): విజయవాడ(గాంధీనగర్), అమరావతికి జగన్ వ్యతిరేకం. దానికి ఎన్ని అడ్డంకులు సృష్టించాలో అన్నీ సృష్టించారు' అని విశ్రాంత ఐపీఎస్ అధికారి, సెంటర్ ఫర్ లిబర్టీ కన్వీనర్ ఏబీ వెంకటేశ్వరరావు అన్నారు. విజయవాడ గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. "అమరావతికి చట్టబద్ధత కల్పించడాన్ని జీర్ణించుకోలేని జగన్ 'మావిగన్' వంటి వింత వ్యాఖ్యలు చేస్తున్నారు. తాను మళ్లీ అధికారంలోకి వస్తే అమరావతిని నాశనం చేస్తానని ఇన్వెస్టర్లను హెచ్చరించేందుకే జగన్ 'మావిగన్'ను ప్రతిపాదించారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి పత్రికలపై రాద్ధాంతం చేస్తున్నారు. ఆయన వ్యాఖ్యలకు వైసీపీ నేతలు మద్దతునివ్వడం దురదృష్టకరం. అమరావతికి రూ.రెండు లక్షల కోట్లు ఖర్చు అవుతుందని తప్పుదారి పట్టిస్తున్న జగన్... ఏలా ఖర్చువుతుందో వివరించాలి" అని ఏబీవీ డిమాండ్ చేశారు.

## వైసీపీ నేతల్లారా.. ఇకనైనా తప్పుడు ప్రచారాలు ఆపండి: మంత్రి జనార్దన్ రెడ్డి..



ఏప్రిల్ 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్): నంద్యాల: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం చేస్తున్న ఆలయాల అభివృద్ధిపై వైసీపీ నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మండిపడ్డారు. ఇలాంటి పనులు చేడయం వల్లే దేవుడు వారిపై ఆగ్రహించారని.. అందుకే 11 సీట్లు ఇచ్చి ఇంట్లో కూర్చొపెట్టారని అన్నారు. ఇవాళ(ఆదివారం) బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రం యాగంటి ఉమామహేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు మంత్రి. ఈ సందర్భంగా పలు అభివృద్ధికి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఆలయ మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రూ. 5.08 కోట్లతో పనులకు శంకుస్థాపన చేశారు. భక్తుల సౌకర్యార్థం రూ. 3.30 కోట్ల వ్యయంతో 16 గదులు, రెండు డార్మిటరీలు, 8 షాపులు నిర్మాణానికి మంత్రి భూమి పూజ చేశారు. అలాగే రూ. 1.25 కోట్లతో నిత్యాన్నదాన సత్రం, రూ. 29 లక్షలతో లడ్డూ పోటు, రూ. 24 లక్షలతో దేవస్థానం ప్రాంగణంలో షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ..'ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. యాగంటి ఉమామహేశ్వర ఆలయ నిధులను గత ప్రభుత్వంలా దుర్వినియోగం చేయకుండా కొత్త కమిటీ సద్వినియోగం చేస్తోంది. 2025 ఏప్రిల్ 1 నుంచి ఈ ఏడాది మార్చి 31 వరకు స్వామివారికి రూ. 5.57 కోట్ల ఆదాయం వచ్చింది. వైసీపీ ప్రభుత్వంలో 2021 నుంచి 2024 వరకు రూ. 7 కోట్ల ఆదాయం వచ్చింది.. కానీ ఆ సొమ్ముకు లెక్కాపత్రం లేదు. నేడు స్వామివారి ఆదాయంతో మేము చేస్తున్న అభివృద్ధి కళ్ల ముందు కనపడుతోంది. గత ప్రభుత్వంలో స్వామివారి ఆదాయం ఎక్కడికి పోయినట్లు?.. ఆలయ ఆదాయ వనరులు ఏం చేసినట్లు?.. భగవంతుడికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత నాటి పాలకమండలపై ఉంది.

ఇప్పటికే సుమారు 10 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ స్థలం ఏర్పాటు చేశాం. నేడు వైసీపీ నేతలు పార్కింగ్ స్థలం ఏర్పాటుపైనా కోర్టులో పిటిషన్ వేయడం దుర్మార్గం. అటవీ భూమి కొల్లగొడుతున్నారంటూ దుష్ప్రచారం చేస్తున్నారు. మేము ప్రజల కోసం పని చేస్తుంటే విమర్శలు చేస్తున్నారు. విధి నిర్వహణలో భాగంగా పని చేస్తున్న అధికారులపై బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇప్పటికే దేవుడు మీ అంతు చూసి ఇళ్లలో కూర్చోబెట్టాడు. కూటమి ప్రభుత్వంలో ఎవరిపై ఎటువంటి చర్యలు తీసుకోవాలో మాకు తెలుసు. మీరు నిజంగా ప్రజలకు సేవ చేయాలంటే సొంత నిధులతో సేవ చేయాలి.

దోచుకోవడం దాచుకోవడం ఇదే వైసీపీ నేతల పని. యాగంటిలో జరుగుతున్న అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటున్నారు. అభివృద్ధి జరిగితే మీకు నొప్పేంటి?. సొంత నిధులతో అభివృద్ధి చేసి మాతో పోటీ పడండి. కక్ష సాధింపు వైఖరి మానుకోవాలి. ఆలయ అభివృద్ధికి సలహాలు, సూచనలకు మాత్రమే మేము పరిమితమయ్యాం. దేవాలయంలో రాజకీయాలకు వ్యతిరేకం. వ్యక్తిగతంగా ఎప్పుడూ ఆలయంలో ఆధిపత్యం కోసం ప్రయత్నించలేదు. త్వరలో ఈ అభివృద్ధి కార్యక్రమాలు అన్ని పూర్తి చేసి ప్రజలకు అంకితం ఇస్తాం' అని హామీ ఇచ్చారు.

## మహిళా బిల్లు మద్దతు కోసం పలు కార్యక్రమాలు: ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్



ఏప్రిల్ 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్): విజయవాడ, చట్టసభల్లో మహిళా బిల్లు ఆమోదం పొందేందుకు మద్దతుగా కూటమిలోని పార్టీల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపడుతున్నామని ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ వెల్లడించారు. ఆదివారం విజయవాడలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా మహిళలతో ర్యాలీలు, సభలు నిర్వహిస్తామన్నారు. అలాగే వాల్ రైటింగ్, సిగ్నేచర్ క్యాంపులు, మిస్డ్ కాల్స్ ద్వారా ఈ బిల్లు ఆమోదం పొందేందుకు ప్రజల మద్దతు కూడగడతామని చెప్పారుఏప్రిల్ 16,17,18 తేదీల్లో పార్లమెంట్‌లో జరిగే చర్చల్లో చట్ట సభల్లో మహిళ బిల్లు ఆమోదం పొందుతుందని మాధవ్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ నెల 18వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు చేస్తామని ప్రకటించారు. 2029 నాటికి మహిళా బిల్లు పూర్తి స్థాయిలో అమల్లోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. దేశాభివృద్ధి, రాష్ట్రాభివృద్ధిలో బీజేపీది కీలక పాత్ర అని స్పష్టం చేశారు. ప్రజలకు సేవ చేయాలని భావించే మహిళలు బీజేపీలోకి రావాలని పిలుపునిచ్చారు. ఏ పార్టీ అయినా గెలుపు కోసం పని చేస్తుందని.. నాయకులు తయారు కావాల్సి ఉందన్నారు.

2029 నాటికి జన గణన, డీ లిమిటేషన్, మహిళా బిల్లు అన్నీ పూర్తవుతాయని ఏపీ బీజేపీ చీఫ్ ధీమా వ్యక్తం చేశారు. మొదటి నుంచీ మహిళలకు బీజేపీ ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సెప్టెంబర్ 23వ తేదీన మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకొచ్చారని గుర్తు చేశారు. చట్టసభల్లో మహిళలు రెండు శాతం ఉండే పరిస్థితి నుంచి.. నేడు వంద మందిపైగా ఉన్నారని వివరించారు. దేవెగౌడ ఆధ్వర్యంలో మహిళా బిల్లు పెట్టినా సభలో ఆమోదం పొందలేదని పేర్కొన్నారు.

మహిళా బిల్లు లోక్‌సభలోకి రాకుండా నిలిపి వేసిందంటూ కాంగ్రెస్ పార్టీపై ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ నిప్పులు చెరిగారు. మోదీ సారథ్యంలో లోక్ సభ, రాజ్యసభల్లో మహిళా బిల్లుకు పూర్తి మద్దతు లభిస్తుందన్నారు. పార్లమెంటు ప్రత్యేక సమావేశాల ద్వారా ఈ బిల్లును సవరణ చేసుకుని పూర్తి స్థాయిలో అమల్లోకి తీసుకురానున్నారని వివరించారు. మహిళలు, పురుషులు అన్ని రంగాల్లో సమానంగా రాణించాలనేదే బీజేపీ అభిప్రాయమన్నారు.

ఈ బిల్లుకు అంతా పూర్తి మద్దతు ఇచ్చేలా ప్రధాని మోదీ చర్యలు తీసుకున్నారని చెప్పారు. సోమవారం సభను కాంగ్రెస్ పార్టీ బాయ్ కాట్ చేసే ఆలోచనలో ఉన్నట్లు తమకు సమాచారం ఉందన్నారు. కాంగ్రెస్ నేత సోనియా గాంధీ ఉన్నా.. మహిళా బిల్లుకు పూర్తి స్థాయిలో ఆ పార్టీ ఆమోదం ఇవ్వకపోవడం విచారకరమన్నారు. మోదీ నేతృత్వంలో నారీ శక్తి వందన్‌కు పూర్తి ఆమోదం వచ్చేలా చేశారని వివరించారు.

ఖర్గే వ్యాఖ్యలకు మాధవ్ కౌంటర్

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యలు సభ్య సమాజంతో పాటు ఎవరూ అంగీకరించరని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. ఒక వర్గాన్ని పూర్తి స్థాయిలో నాశనం చేయాలనే ఉద్దేశంతోనే ఆయన ఈ వ్యాఖ్యలు చేశారన్నారు. రాజకీయాల్లో ఇలాంటి నాయకులు ఉండకూడదని అభిప్రాయపడ్డారు. బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అత్యంత దిగజారుడు విధంగా మల్లికార్జున్ ఖర్గే తీరు ఉందంటూ మండిపడ్డారు.

ప్రధాని మోదీకి ధన్యవాదాలు: ఏపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు

మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఆమోదం లభించిన సందర్భంగా దేశంలోని మహిళా లోకం తరఫున ప్రధాని మోదీకి ఏపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు నిషితారాజు ధన్యవాదాలు తెలిపారు. చట్టసభల్లో మూడో వంతు మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం శుభ పరిణామమన్నారు. ఝాన్సీ లక్ష్మీ భాయి, రాణీ రుద్రమదేవి వంటి ఎంతో మంది నారీ మణులను స్ఫూర్తిగా తీసుకుని ఈ రిజర్వేషన్ అమలు చేసుకుంటున్నామని చెప్పారు. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ముద్ర యోజన వంటి అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. స్టాండప్, స్టార్టప్ ఇండియాలో 84 శాతం మహిళలే ఉన్నారని నిషితా రాజ్ గుర్తు చేశారు. బారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ లాంటి చాలా మందికి ప్రధాని మోదీ అవకాశాలు కల్పించారని వివరించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మహిళలకు భద్రత కల్పించారని చెప్పారు. ఉజ్వల యోజన ద్వారా ప్రతి ఇంటికీ గ్యాస్ సిలిండర్ అందించారని వివరించారు. 2047 నాటికి వికసిత్ భారత్ నినాదంతో ప్రపంచంలో తొలి స్థానంలో భారత్ నిలబడేలా మోదీ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

## అమరావతిపై జగన్‌కు కడుపుమంట



అమరావతి, ఏప్రిల్ 12 (క్రైమ్ కౌంటర్ న్యూస్): అమరావతిలో మౌలిక సదుపాయాలు, భవన నిర్మాణాల పనులు శరవేగంగా సాగుతుండటాన్ని చూసి.. కడుపుమంటతోనే జగన్ మరోసారి అమరావతిపై విషం కక్కుతున్నారని మంత్రి పొంగూరు నారాయణ మండిపడ్డారు. అమరావతిలో పనులు ఇంత వేగంగా పూర్తవుతాయని జగన్ ఊహించలేదన్నారు. దీంతో ఆయనలో ఆందోళన మొదలైందని, అమరావతిపై పచ్చి అబద్ధాలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవాలనే ఉద్దేశంతోనే జగన్ కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుపై పార్లమెంటులో చర్చ జరుగుతుండగా.. తాడేపల్లి ప్యాలట?సలో జగన్ ప్రెస్‌మీట్ పెట్టి 'మావిగన్' అంటూ కొత్త ప్రతిపాదన తీసుకురావడాన్ని రాష్ట్ర ప్రజలతోపాటు వైసీపీ వాళ్లు కూడా ఛీ కొడుతున్నారని విమర్శించారు. "మావిగన్' గురించి వైసీపీ ఎంపీలకు ముందుగా ఏమీ చెప్పకపోవడంతో ఏం చేయాలో తెలియక వారు పార్లమెంటు నుంచి బయటకు వచ్చేశారు. ఒక్క వైసీపీ తప్ప దేశంలోని అన్ని పార్టీలు అమరావతికి మద్దతు పలికాయి. అమరావతిని ఎవరూ కదిలించలేరు." అని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. వైసీపీ నేతలు సజ్జల రామకృష్ణారెడ్డి, బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు వంటి వైసీపీ నేతలు 'మావిగన్'పై ఏం చెప్పాలో తెలియక ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. విశాఖపట్నాన్ని రాజధానిని చేస్తానని జగన్ ప్రకటిస్తే.. అక్కడే వైసీపీ తుడిచిపెట్టుకుపోయిందని గుర్తు చేశారు.వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లూ జగన్ పిచ్చి పనులతో రాజధాని అమరావతిలో పనులు నిలిపివేయడం వల్లే ఇప్పుడు రేట్లు భారీగా పెరిగిపోయాయని మంత్రి నారాయణ తెలిపారు. 2014-19 మధ్య కాలంలో రూ. 51 వేల కోట్ల అంచనా వ్యయంతో టెండర్లు పిలిచామని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్.. ఆ పనులను కొనసాగించి ఉంటే ఇప్పుడు ఖర్చు పెరిగేది కాదన్నారు. అమరావతి అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, అయితే.. 2028, ఆగస్టు నాటికి మౌలిక సదుపాయాల పనులు పూర్తవుతాయని మంత్రి నారాయణ తెలిపారు. ఇప్పటి వరకు రూ. 10 వేల కోట్లతో పనులు చేశామని వివరించారు.

క్రైమ్ కౌంటర్ విజయవాడ



# పవిత్ర సంగమం ప్రాంతంలో దర్జాగా కబ్జా చేస్తున్న రియల్టర్..

## చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం..

**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 12(క్రైం కౌంటర్ డెస్క్):** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం కు వెళ్లే దారిలో ఒక ప్రైవేటు పొలాన్ని ప్లాట్లుగా వేసి పక్కనే ఉన్న ఇరిగేషన్ శాఖ కు చెందిన ప్రభుత్వ భూమి నీ వ్యాపార నిమిత్తం రోడ్డుగా మలుచుకుని భారీ స్థాయిలో ప్రైవేట్ రియల్టర్ ధైర్యంగా కబ్జా చేస్తున్నట్టు సమాచారం,ప్రభుత్వ భూమిని కాపాడలేని స్థితిలో ఉన్న వివిధ శాఖల అధికారులు ఉన్నారని స్థానికులు మండిపడుతున్నారు. గతంలో రెయిలింగ్ కట్ చేసి దారిచేశారని ఇప్పుడు ఏకంగా మెటల్ రోడ్డు వేసి తారు రోడ్డు వేసేందుకు సిద్ధమైన రియాల్టర్.

కొద్ది రోజుల క్రితం ఇరిగేషన్ స్థలాన్ని ఆక్రమించి రోడ్డు వేసిన రియాల్టర్ నేడు అధికార పార్టీ అండతోనే కబ్జా చేసినట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం పై పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తక్షణమే ఇరిగేషన్ శాఖ, రెవిన్యూ, మున్సిపల్ అధికారులు కబ్జా చేసే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమి కబ్జాకి గురవుతుంటే అధికారులు చోద్యం చూస్తున్నరని వాపోతున్నారు.

# శ్రీ షిరిడి సాయి మందిరంలో 32వ విగ్రహ ప్రతిష్ఠ వార్షికోత్సవ వేడుకలు..



**ఎన్టీఆర్ జిల్లా,మైలవరం,ఏప్రిల్ 12(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):):** మైలవరంలోని శ్రీ షిరిడి సాయి మందిరంలో 32వ విగ్రహ ప్రతిష్ఠ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు ఆదివారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు మైలవరం నియోజకవర్గం ఇంచార్జ్ అక్కల రామ్మోహన్ రావు (గాంధీ) తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నాయకులను సత్కరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య, వెల్వడం పిఎసిఎస్ చైర్మన్ పురమ సతీష్, మండల ఉపాధ్యక్షులు పడిగల ఉదయ్, మండల సెక్రటరీ ఆకుతోట ఈశ్వర్, మైలవరం టౌన్ అధ్యక్షులు గజరావు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు జి.వి రవితేజ, అలాగే జనసైనికులు లేళ్ల జగదీష్, జరుగు నాగరాజు తదితరులు హాజరయ్యారు. ఈ వేడుకలు భక్తుల మధ్య ఆధ్యాత్మిక వాతావరణాన్ని కలిగించాయి అని తెలిపారు.

# అమెరికాలో తెలుగు యువకుడు సాయి శ్రీహరి కృష్ణ మృతి

**ఏప్రిల్ 12 క్రైమ్ కౌంటర్ న్యూస్):** విజయనగరం: అమెరికాలోని కాలిఫోర్నియాలో తెలుగు యువకుడు మృతిచెందాడు. విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం పిరిడి గ్రామానికి చెందిన సాయి శ్రీహరికృష్ణ.. అగ్రదేశంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నాడు. జన్మదిన వేడుకల సందర్భంగా స్నేహితులతో కలిసి సరదాగా గడిపేందుకు కాలిఫోర్నియాలోని ఓ జలపాతం వద్దకు వెళ్లాడు. నీటిలోకి దిగి ఈత కొడుతుండగా ప్రవాహం మధ్యలో సుడిగుండం ఏర్పడింది.సుడిగుండంలో పడి సాయి శ్రీహరికృష్ణ కొట్టుకుపోయాడు. స్నేహితులు కాపాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. చివరికి యువ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషయం తెలుసుకున్న బాధిత కుటుంబం కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. మరణవార్తతో పిరిడి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# స్వచ్ఛభారత్ -స్వచ్ఛ పోలీస్ స్టేషన్ కార్యక్రమానికి శ్రీకారం..

## ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ప్రాంగనాన్ని శుభ్రం చేపించిన సీఐ..






**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం,ఏప్రిల్ 12(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యంఆధ్వర్యంలో ఆదివారం ఉదయాన్నే స్వచ్ భారత్ లో భాగంగా పోలీస్ స్టేషన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఉదయాన్నే స్టేషన్ సిబ్బందితో కలిసి స్టేషన్ ప్రాంగనాన్ని శుభ్రం చేయడం ప్రారంభించారు. మన స్టేషన్ ముందుగా మన ప్రదేశాన్ని మనం శుభ్రంగా ఉంచుకో వడం వలన మనలో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని తద్వారా స్టేషన్ ప్రాంతం లో ఆహ్లాదకర వాతావరణం కలుగుతుందని స్వచ్ఛత పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్ట?క్రారం చుట్టినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్, సుబ్రహ్మణ్యం తెలిపారు.సిబ్బంది తో కలిసి ఎప్పటినుండో పేరుకుపోయిన చెత్త చెదారాలను శుభ్రంచేశారు.ఈ కార్యక్రమం లో సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీస్, సిబ్బందితో కలిసి స్వచ్ఛభారత్ లో భాగంగా స్టేషన్,హౌస్ లో నిర్వహించారు.

# వైయస్సార్సీపి రాష్ట్ర ఐటీ విభాగం సెక్రటరీగా కుమ్మరి నాగరాజు..



**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 12(క్రైం కౌంటర్ డెస్క్):** ఇబ్రహీంపట్నంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ మంత్రి మైలవరం నియోజకవర్గం ఇంచార్జీ జోగి రమేష్, కుమ్మరి నాగరాజుకు రాష్ట్ర ఐటీ విభాగం సెక్రటరీగా నియమించారు. ఈ సందర్భంగా కుమ్మరి నాగరాజు మాట్లాడుతూ తనా మీద నమ్మకంతో బాధ్యతగల పదవికి తనను నియమించినందుకు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ నీ బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకుని వైఎస్ఆర్సిపి పార్టీ నాయకుల తనాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అలాగే తనాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని వైయస్సార్ పార్టీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞుడిగా ఉంటానని కుమ్మరి నాగరాజు తెలిపారు.అలాగే పలువురు ప్రజా ప్రతినిధులు కుమ్మరి నాగరాజుకు అభినందనలు తెలియజేశారు.

# కష్టజీవిని వరించిన కైకలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పదవి



**ఏలూరు జిల్లా ముదినేపల్లి:::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి:::** కష్టజీవిని వరించిన కైకలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పదవి ముదినేపల్లి మండలం పెదపాలపర్రు గ్రామ నివాసి రైతు కుటుంబానికి చెందిన పల్లపోతు సత్యన్నారాయణ భార్య పల్లపోతు ఉషారాణిని కైకలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి (మాజీ మార్కెట్ యర్డ్ చైర్మెన్) బలపర్చగా ఏం.ఎల్.ఏ.కామినేని శ్రీనివాన్ ఆదేశాలతో ఎన్.డీ.ఏ.కూటమి నాయకులు మద్దత్తుతో కైకలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పదవి వరించగా పెదపాలపర్రు గ్రామ తెలుగుదేశం నాయకులు ఆనందాన్ని వ్యక్తపరిచారు.చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి మాట్లాడుతూ పల్లపోతు ఉషారాణి,ఆమె భర్త రైతు కుటుంబానికి చెందిన వారని,కష్టాన్ని నమ్ముకొని నీతి,నిజాయితీ గా జీవిస్తూ,నేటి తరానికి మార్గదర్శంగానూ, ఆదర్శ రైతు కుటుంబం గానూ,జీవిస్తున్నారని తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి తనకు,పార్టీకి మద్దత్తు నిస్తున్నారని అన్నారు.కైకలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా విధులు నిర్వహించి కైకలూరు నియోజక వర్గానికి,ముదినేపల్లి మండలానికి, పెదపాలపర్రు గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు.రైతులకు ఇబ్బంది కలుగకుండా, మార్కెట్ యార్డ్ ద్వారా సేవలు చేయ్యాలన్నారు.గ్రామంలో ని పలువురు తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు పల్లపోతు ఉషారాణి దంపతులకు శుభాకాంక్షలు తెలియచేశారు.

# గుంటూరు ఆక్స్ఫర్డ్ హై స్కూల్ లో ఉత్సాహంగా కిడ్స్ ఫెస్ట్.

## విద్యార్థులు క్రమశిక్షణ, చురుకుతనం అలవర్చుకోవాలన్నా - ఎం ఈ ఒ పుష్పలత




**ఎన్టీఆర్ జిల్లా,కొండపల్లి మున్సిపాలిటీ,ఏప్రిల్ 12(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** ఇబ్రహీంపట్నం లోని గుంటూరు ఆక్స్ఫర్డ్ హై స్కూల్ లో కిడ్స్ ఫెస్ట్ ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి పుష్పలత, విద్యాసంస్థల ఆర్ ఐ యలమందా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎంఈఓ పుష్పలత మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, చురుకుతనం అలవర్చుకోవాలని తెలిపారు. చదువుతోపాటు విజ్ఞానం పెంచుకోవాలని, ర్యాంకుల కోసం కాకుండా పరిపూర్ణమైన ప్రతిభ ను అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం ఆర్ఐ ఎలమంద మాట్లాడుతూ విద్యార్థులను ర్యాంకులతో పోల్చరాదని తల్లిదండ్రులకు హితవు పలికారు, ఎవరికి వారికి వేరువేరుగా టాలెంట్ ఉంటుందని, కేవలం ర్యాంకులతో వారి జ్ఞానాన్ని కొలమానం చేయవద్దు అని తెలిపారు. టీచర్స్ కి విద్యార్థులు అందరూ సమానమేనని అందరికీ ఒకేలా విద్యాబోధన చేస్తారని తెలిపారు. తల్లిదండ్రులు టీచర్స్ కేవలం వనరులు అందించే వారు మాత్రమే అని వాటిని ఉపయోగించి ఎలా ఎదగాలో అది విద్యార్థుల చేతిలోనే ఉంటుందని తెలిపారు. అనంతరం యూకేజీ నుండి మొదటి తరగతికి వెళ్లే పిల్లలకు గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్లు అందజేశారు.విద్యార్థినీ విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు వీక్షకులకు విశేషంగా అలరించాయి.

# తిరుచానూరు పద్మావతి ఆలయ వాహన బేరర్లపై వైసీపీ బ్యాచ్ దాడి..

**ఏప్రిల్ 12 క్రైమ్ కౌంటర్ న్యూస్):** తిరుపతి: ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా వైసీపీ మూకలు రెచ్చిపోతూనే ఉన్నాయి. ప్రతి రోజూ వివాదాలు సృష్టిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారు. ఎప్పుడూ ఏదో ఒక విషయంలో వివాదాలు సృష్టిస్తూనే ఉంటున్నారు ఫ్యాన్ పార్టీ కార్యకర్తలు. తరచుగా టీడీపీ కార్యకర్తలు, నేతలపై దాడులకూ తెగపడుతున్నారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయాలపైనా దాడులకు యత్నించి విమర్శలపాలయ్యారు. ఈ ఘటనలో పలు జిల్లాల్లో వారిపై కేసులు నమోదు అయ్యాయి. తాజాగా తిరుపతి జిల్లాలోనూ వైసీపీ గ్యాంగ్ రెచ్చిపోయింది. ఏకంగా పద్మావతి ఆలయ సిబ్బందిపైనే దాడి చేశారు.తిరుపతి జిల్లా తిరుచానూరులో వైసీపీ మూక రెచ్చిపోయింది. తిరుచానూరు తూర్పు మాడ వీధిలో పలువురిపై వైసీపీ గ్యాంగ్ దాడికి పాల్పడింది. శనివారం రాత్రి స్వామివారి గజవాహన సేవ ముగిసిన తర్వాత ఈ ఘటన చోటు చేసుకుంది. రోడ్డుపై వెళ్తున్న ద్విచక్రవాహనం సైడ్ ఇచ్చే విషయంలో వివాదం చెలరేగింది. దీంతో రెచ్చిపోయిన వైసీపీ కార్యకర్తలు.. పద్మావతి అమ్మవారి ఆలయ వాహన బేరర్లను చితకబాదారు. ఈ ఘటనలో ఆలయ బేరర్లు ముగ్గురికి గాయాలు అయ్యాయి. బాధితులు వెంటనే ఆస్పత్రికి వెళ్లి చికిత్స తీసుకుంటున్నారు. అయితే, వైసీపీ బ్యాచ్ తరుచూ ఇలానే ప్రవర్తిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వారి చర్యలను కట్టడి చేసి శాంతిభద్రతలు కాపాడాలని కోరుతున్నారు.



## ఇమ్మూ మంచి స్నేహితుడే.. కానీ బిగ్‌బాస్‌లో సపోర్ట్ చేయకపోవడానికి కారణమిదే:

ఈటీవీలో ప్రసారమైన 'పటాస్' షోతో మంచి గుర్తింపు తెచ్చకుంది ఫైమా. తన కామెడీ పంచులతో అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత జబర్దస్త్ లోనూ అడుగు పెట్టి బుల్లితెర ఆడియెన్స్ కు బాగా చేరువైంది. ఇక బిగ్ బాస్ తెలుగు సీజన్ 6లోనూ కంటెస్టెంట్ గా అడుగు పెట్టింది ఫైమా. విజేతగా నిలవకున్నా తన ఆట, మాట తీరుతో మరింత మంది అభిమానులను సొంతం చేసుకుంది. కాగా జబర్దస్త్ వేదికపై ఫైమా- ఇమ్మాన్యుయేల్ ది మంచి జోడి. వీరి కాంబోలో వచ్చిన స్కిట్స్ బుల్లితెర ఆడియెన్స్ ను కడుపుబ్బా నవ్వించాయి. కేవలం ఆన్ స్క్రీన్ పైనే కాదు.. ఆఫ్ స్క్రీన్ లోనూ వీరిద్దరూ మంచి ఫ్రెండ్స్. అయితే గత బిగ్ బాస్ సీజన్ లో ఇమ్మాన్యుయేల్ కు ఫైమా సపోర్ట్ చేయలేదన్న ప్రచారం జరిగింది. తాజాగా ఈ విషయంపై ఫైమా స్పందించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూకు హాజరైన ఆమె తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంది. అదే సమయంలో ఇమ్మాన్యుయేల్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది.బిగ్ బాస్ హౌస్‌లోకి వెళ్లిన నా స్నేహితుడు ఇమ్మాన్యుయేల్ కు నేను బహిరంగంగా మద్దతు తెలపకపోవడానికి ప్రధాన కారణం 'నేటివిటీ', 'వ్యక్తిగత ఆట'. సాధారణంగా జబర్దస్త్ వంటి షోలలో కలిసి నటించినప్పుడు ఉండే సాన్నిహిత్యం వేరని, కానీ బిగ్ బాస్ అనేది పూర్తిగా వ్యక్తిత్వానికి సంబంధించిన ఆట. నేను ఇమ్మానియేల్‌కు సపోర్ట్ చేయలేదని చాలా మంది అనుకుంటున్నారు. కానీ, ఒక ఆటగాడిగా అతను ఎలా ఆడుతున్నాడో ఆడియెన్సే నిర్ణయించాలి. నా సపోర్ట్ వల్ల అతనికి ఒరిగేది ఏమీ ఉండదు. పైగా, బిగ్ బాస్ హౌస్‌లో ఉన్నప్పుడు బయట నుంచి వచ్చే సపోర్ట్ కంటే, లోపల చేసే పెర్ఫామెన్సే చాలా ముఖ్యం. ఇమ్మాన్యుయేల్ తనదైన శైలిలో ఆడితేనే అతనికి గుర్తింపు వస్తుంది.

'జబర్దస్త్ స్టేజ్‌పై మా జోడీకి మంచి క్రేజ్ ఉంది. కానీ బిగ్ బాస్ వేదికపైకి వచ్చేసరికి పరిస్థితులు మారతాయి. స్నేహితులం కదా అని గుడ్డిగా సపోర్ట్ చేయడం వల్ల అతనికి నష్టం కలిగే అవకాశం ఉంది. అందుకే అతను స్వతంత్రంగా ఎదగాలి. ప్రేక్షకుల మనసులు గెలుచుకోవాలని నేను కోరుకున్నాను. షో నిబంధనలు, వ్యక్తిగత కారణాల వల్ల కొన్ని సందర్భాల్లో మద్దతు తెలపలేకపోయాను' అని ఫైమా చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ జబర్దస్త్ నటి కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి.



## తినేముందు ఈ నిజాలు ఒక్కసారి తెలుసుకోండి..

భారతదేశంలో స్ట్రీట్ ఫుడ్ సంస్కృతి వేగంగా మారుతోంది. సమోసాలు, బజ్జీల స్థానాన్ని ఇప్పుడు మోమోస్ ఆక్రమించేశాయి. స్టీమ్డ్, తందూరి, ఫ్రైడ్, పెరి పెరి.. ఇలా రకరకాల ఫ్లేవర్లలో లభిస్తూ నోరూరిస్తున్న ఈ మోమోలు, ఆరోగ్యానికి మాత్రం తీరని నష్టాన్ని కలిగిస్తున్నాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేవలం రుచి కోసం వీటిని నిత్యం తినడం వల్ల కలిగే తీవ్రమైన పరిణామాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. మోమోస్ తయారీలో ప్రధానంగా వాడేది మైదా. ఇది శరీరానికి అత్యంత హానికరం. మైదాలో ఫైబర్ అస్సలు ఉండదు. దీనివల్ల జీర్ణక్రియ మందగించి, కడుపు ఉబ్బరం, ఎసిడిటీ, తీవ్రమైన మలబద్ధకం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఇందులో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండి, శరీరానికి కావాల్సిన ప్రోటీన్లు మరియు విటమిన్లు శూన్యం. ఇది కేవలం ఖాళీ కేలరీలను మాత్రమే శరీరానికి అందిస్తుంది.

రక్తపోటు -- గుండెపై ప్రభావం

మోమోస్‌తో పాటు ఇచ్చే ఆ ఎర్రటి కారంగా ఉండే చట్నీలు, సాస్‌లు రుచిగా ఉన్నా, లోపల భారీ ప్రమాదాన్ని దాచి ఉంచుతాయి. సాస్‌లలో ఉండే మోతాదుకు మించిన సోడియం రక్తపోటును పెంచుతుంది. వేయించిన మోమోస్‌లో ఉండే ట్రాన్స్-ఫ్యాట్స్ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను పెంచి, గుండె జబ్బులకు దారితీస్తాయి.

డయాబెటిస్ ముప్పు.. జాగ్రత్త

శుద్ధి చేసిన పిండితో చేసిన మోమోలను తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరుగుతాయి. ఇది దీర్ఘకాలంలో ఇన్సులిన్ సున్నితత్వాన్ని తగ్గించి, చిన్న వయస్సులోనే మధుమేహం వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది.

ఆ సాస్‌లే అసలైన విలన్లు

మోమోస్‌తో ఇచ్చే కారంగా ఉండే ఎర్ర చట్నీలలో కృత్రిమ రంగులు, రుచులు, అనారోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి కడుపులోని లైనింగ్‌ను దెబ్బతీసి, గ్యాస్ట్రిక్ అల్సర్లకు కారణమవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

నిపుణుల సూచన ఆహారాన్ని ఆస్వాదించడం తప్పు కాదు, కానీ అది మన ఆరోగ్యాన్ని



బలి తీసుకోకూడదు.

పరిమితి విధించుకోండి: మోమోలను ప్రతిరోజూ తినే అలవాటు ఉంటే వెంటనే మానుకోండి. అప్పుడప్పుడు (నెలలో ఒకట్రెండు సార్లు) రుచి కోసం తినడం వల్ల పెద్దగా నష్టం ఉండకపోవచ్చు.

ప్రత్యామ్నాయాలు: మైదాకు బదులుగా గోధుమ పిండితో ఇంట్లోనే వండుకుని తినడం మంచిది.

ఆరోగ్యకరమైన చట్నీ: కృత్రిమ సాస్‌లకు బదులుగా ఇంట్లో తయారు చేసిన టొమాటో లేదా కొత్తిమీర చట్నీని వాడండి.

రుచి కోసం ఆరోగ్యాన్ని పాడుచేసుకోవద్దు. బరువు పెరగడం, పోషకాహార అసమతుల్యత వంటి సమస్యల నుంచి తప్పించుకోవాలంటే మోమోస్ వినియోగంపై నియంత్రణ అవసరం. గుర్తుంచుకోండి.. రుచి క్షణకాలం, ఆరోగ్యం జీవితకాలం.


## అమృత ఫలం.. ఒక్కసారి రుచి చూస్తే వెంటపడాల్సిందే..



తునికిపండు.. అలియాస్ అమర్‌ఫల్.. పేరులోనే అమరత్వం వుంది. దీని విశేషాలు కూడా అంతే గొప్పగా ఉంటాయి. వేసవి కాలంలో ఆరోగ్యాన్ని ప్రసాదించి, ఆయువును పెంచే పండు కావడంతోనే దీనికి అమర్‌ఫల్ అన్న పేరు వచ్చిందని చెబుతారు. దీనిని అడవి సపోటా అనికూడా పిలుస్తారు. చూడటానికి చిన్నగా ఉంటూ.. తింటే చిత్ర విచిత్రంగా అనిపించే ఈ పండులో పోషకాలు పుష్కలం. ఈ పండు పైభాగం గట్టిగా ఉండటుంది.. లోపల మాత్రం గుజ్జు చాలా మెత్తగా నాజూగ్గా ఉంటుంది. అందులోనే గింజలూ కూడా ఉంటాయి. పండు గుజ్జు రుచి కూడా కొంత తీపి, కొంత వగరు కలగలిసి స్పెషల్ రుచిని కలిగి ప్రత్యేకంగా ఉంటుంది. ఆదిలాబాద్ ఏజెన్సీలో మాత్రమే ఈ తునికి పండ్లు విస్తారంగా కాస్తాయి.ఒక్కసారి దీని రుచి చూస్తే.. మళ్లీ మళ్లీ కావాలని కోరుకుంటారు. అలాగని ఎప్పుడు పడితే అప్పుడు ఈ పండు దొరకదు. వేసవిలో మాత్రమే ఈ పండు అందుబాటులో ఉంటుంది. ఎన్నో ఔషధ గుణాలను తనలో ఇముడ్చుకున్న తునికి పండ్లు ఏప్రిల్, మే నెలల్లో మాత్రమే దొరుకుతాయి. అది కూడా ఆదిలాబాద్ అడవుల్లో మాత్రమే లభిస్తాయి. వేసవి వచ్చిందంటే చాలు ఆదిలాబాద్ అడవుల్లో తునికి పండ్ల కోసం ఆదివాసీ బిడ్డల ప్రయాణం మొదలవుతుంది. వీటి సేకరణ పద్ధతి కూడా చాలా ప్రత్యేకంగా ఉంటుంది. ఉదయం ఆరు గంటల లోపే గిరిజనులు అడవిలోకి వెళ్లి ఈ తునికి పండ్లను సేకరిస్తారు.

ఈ తునికి పండ్లలో కార్బొహైడ్రేట్లు తక్కువగానూ, ప్రొటీన్లు ఎక్కువగానూ ఉంటాయి. శరీరానికి కావాల్సిన ఖనిజ లవణాలు, ఫైబర్ కూడా వీటి ద్వారా పుష్కలంగా లభిస్తాయి. రోగ నిరోధక శక్తిని పెంచే విటమిన్ ఎ, సి ఈ ఫలాల్లో సమృద్ధిగా ఉంటాయి.ఇవి రక్తంలో చక్కెర స్థాయులను నియంత్రణలో ఉంచుతాయని... కంటిచూపును మెరుగుపరుస్తాయని.. ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉండటంతో జీర్ణక్రియ మెరుగు పడుతుందని చెపుతున్నారు నిపుణులు.. తునికి పండ్లలో పొటాషియం అధికంగానూ, సోడియం తక్కువగానూ ఉంటుందని.. ఫలితంగా ఈ పండ్లను తీసుకుంటే రక్తపోటు నియంత్రణలో ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. నోటిపూతకూ అయితే ఈ పండు దివ్యౌషధంగా పనిచేస్తుందని చెపుతున్నారు వైద్యులు. మరీ ఇంతటి పోషక విలువలున్న ఈ పండును మీరు కూడా ఓ సారి రుచి చూడండి..

## ఆ విషయంలో ముంబై ఇండియన్స్ తుస్సు: అశ్విన్




స్పోర్ట్స్ డెస్క్: ఐపీఎల్ 2026లో భాగంగా ఇవాళ మరో కీలక పోరు జరగనుంది. మరికాసేపట్లో ముంబై ఇండియన్స్, రాయల్స్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ముంబై జట్టు కేవలం రోహిత్ శర్మపైనే ఆధారపడిందని అనుకోవడం చాలా పొరపాటని తెలిపాడు. అశ్విన్ తన యూట్యూబ్ ఛానల్‌లో మాట్లాడుతూ...ముంబై బ్యాటింగ్ లైనప్ చాలా పటిష్ఠంగా ఉందని, ఆ జట్టుకు రోహిత్ ఒక్కడే దిక్కు కాదని వెల్లడించాడు. అశ్విన్ ముంబై జట్టు బ్యాటింగ్ గురించి మాట్లాడుతూనే ఆ జట్టు ఎదుర్కొంటున్న అసలు సవాళ్లను ప్రస్తావించాడు. ఈ సీజన్లో ముంబై జట్టును బౌలింగ్ విభాగం దెబ్బతీస్తోందని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. ముఖ్యంగా స్పిన్ విభాగం ఆశించిన స్థాయిలో రాణించడం లేదని, స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు మిగిలిన బౌలర్ల నుంచి తగిన సహకారం లభించడం లేదని పేర్కొన్నాడు.

ఓపెనింగ్ బౌలర్లు కూడా ధారాళంగా పరుగులు ఇస్తుండటం హార్దిక్ సేనకు తలనొప్పిగా మారిందని అశ్విన్ విశ్లేషించాడు. అలానే ముంబై, బెంగళూరు జట్ల మధ్య పోటీ అంటేనే అది రోహిత్ శర్మ వర్సెస్ విరాట్ కోహ్లీగా మారుతుందని, వాంఖడే స్టేడియంలో మరో భారీ స్కోర్ల మ్యాచ్ ఖాయమని అతడు జోస్యం చెప్పాడు. మొత్తంగా అశ్విన్ చేసిన ఈ కామెంట్స్ మ్యాచ్‌కు ముందు ఇరు జట్ల అభిమానుల్లో కాక రేపుతున్నాయి.



Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In